నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 23, మార్చి 2025 16 పేజీలు






# పౌచ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

హాలియా, ప్రభాతవార్త, మార్చి 22

విద్యార్థులు పరీక్ష కేంద్రం కు వచ్చేటప్పుడు వారి వెంట తెచ్చుకుంటున్న పౌచలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరీక్షల నిర్వాహకులకు సూచించారు. శనివారం హాలియాలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్పరెంట్

2లో...



# బర్డ్ ఫ్లూ.. కలకలం

- 50 వేల కోళ్ల పూడ్చి వేత
- రైతుకు సుమారుగా కోటి రూపాయల నష్టం
- రంగంలోకి దిగిన పశుసంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ బృందాలు
- చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ పరిధిలోనూ బర్డ్ ఫ్లూ

**భువనగిరి/చిట్యాల రూరల్ మార్చి 22 ప్రభాతవార్త :** జిల్లాలో మరో సారి బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. యాదాద్రి భువనగిరి జిల్లాభూదానోపోచంపల్లి మండలం దోతిగూడెం గ్రామంలోని శ్రీనివాఫౌల్ట్రీఫాంలోని కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లు నిర్ధారణ అయ్యింది. మరో వైపు నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ పరిధిలో బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ పరిధిలో బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. దీంతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు.



2లో..



2వ పేజీలో..

## బెట్టింగ్ యాప్ ప్రమోటర్ భయ్యా సన్నీ యాదవ్ పై .. కేసు నమోదు

తుంగతుర్తి, మార్చి22. ప్రభాతవార్త

ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేసి ప్రజలను మోసం చేస్తున్న పలువురు

# మామిడి తోటలకు.. తెగుళ్లు!

వాతావరణంలో అనుకోని మార్పులు

- రాలుతున్న పూత, పిందె
- అదుపులోకి రాని తెగుళ్లు
- తగ్గనున్న దిగుబడి
- వైరస్ ప్రభావం అంటున్న మామిడి రైతులు
- ఆందోళనలో రైతన్నలు



**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

ఆరుగాలం కష్టించి మామిడి తోటలను సాగు చేస్తున్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెడుతున్నారు. పంట దిగుబడి పై కొండంత ఆశ పెట్టుకుంటున్నారు. లాభాలు వస్తాయని ఆశిస్తున్నారు. చేసిన అప్పులు తీరుతాయని సంతోష పడుతుంటారు. మామిడి దిగుబడిపై ఎంతో ఆశలు పెట్టుకున్నా రైతన్నకు ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిభందకం ఏర్పడడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. జరిగిన నష్టానికి కోలుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఆశించిన దిగుబడి రాక అప్పుల పాలవుతున్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మామిడి తోటలు సాగుచేసిన రైతాంగం పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. వాతావరణం లో అసాధారణ మార్పులతో మామిడి తోటలు సంక్షోభంలో కూరుకుపోయాయి. తోటలకు తెగుళ్ల సోకడంతో పూత, పిందే రాలిపోతుంది. ఇప్పటికే సుమారు 50 శాతం పూత పిందే రాలిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తోటలను కాంట్రాక్ట్ కు తీసుకున్న వారు లబోదిబోమంటున్నారు. తోటల పరిస్థితి చూస్తే తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలు కాక తప్పదు అంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 71 మండలాలు ఉన్నాయి. 50 శాతం మేర మండలాల్లో మామిడి తోటలు సాగు చేశారు. తోటలకు కొత్త వైరస్ లు సోకడంతో ఎన్ని రకాల మందులను పిచికారి చేసినప్పటికీ అదుపులోకి రావడం లేదని రైతన్న ఆవేదన చెందుతున్నారు. పెట్టుబడి పెరుగుతుందే తప్ప తెగుళ్ల మాత్రం అదుపులోకి రావడం లేదు.

2 లో..



# ఊపందుకున్న.. వరి కోతలు

హుజూర్‌నగర్ (గరిడేపల్లి), మార్చి 22, ప్రభాతవార్త :

ఆయకట్టులో వరి కోతలు షురూ అయ్యాయి.... వేసిన వరి పంట చేతికి రావడంతో రైతాంగం ఉరుకుల పరుగుల మీద పంట కోతలు ప్రారంభించారు.... అయితే రెండు రోజులుగా కారు మబ్బులు కనిపిస్తుండడంతో రైతాంగాన్ని కలవరపెడుతున్నాయి..... నిన్నటి వరకు బాగానే ఉన్న ధాన్యం రేటు..... కారుమబ్బుల ప్రభావంతో

- కలవర పెడుతున్న కారు మబ్బులు
- రేట్లు తగ్గించిన మిల్లర్లు
- ఆరబోసిన ధాన్యం.
- ఆందోళనలో రైతాంగం......
- బారులు తీరిన ధాన్యం ట్రాక్టర్లు

2 లో..

## తెగుళ్ల బారిన మామిడి తోటలు

### (మొదటి పేజీ తరువాయి..)

పగటిపూట ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడం రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోవడము ఉదయాన్నే మంచు కురవడం తదితర కారణాలతో మామిడి తోటలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంచు తేనె పురుగు, ఎర్ర పురుగు, టెంక పురుగు, పలుచోట్ల తామర పురుగు తదితర తెగుళ్లు సోకడంతో పూత పిందె రాలిపోయి దిగుబడిపై తీవ్ర ప్రభావము చూపుతుందని రైతులు వాపోతున్నారు. కోడిగుడ్డు పరిమాణం వరకు పెరిగిన కాయలపై బ్రౌన్ కలర్ లో గీతలు మచ్చలు ఏర్పడ్డాయి. ఉష్ణోగ్రతల్లో మార్పులు వాతావరణం లో అసాధారణ మార్పులు మామిడి తోటల రైతులను కోలుకోకుండా చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల ఎకరాల్లో మామిడి తోటలో విస్తరించి ఉన్నాయి. 2.70 లక్షల ఎకరాలు ఖాతకాసే స్థాయిలో ఉన్న తోటల విస్తీర్ణం. తెగుళ్ల నివారణకు ఇప్పటికే ఒక్కొక్క రైతు ఏడు పర్యాయాలు వివిధ రకాల మందులను పిచికారి చేశారు. కోదాడ, సూర్యాపేట, హుజూర్నగర్ ప్రాంతాలలో తెగుళ్ల బారిన మామిడి తోటలు పడ్డాయి. ఉద్యానవన శాఖ అధికారుల సలహాలు సూచనలు తీసుకుంటూ మందులను పిచికారి చేస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందని పెట్టుబడి పెరుగుతుందని ఆవేదన చెందుతున్నారు. ఎకరానికి 50 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతులు తెలిపారు. ప్రస్తుతము తోటల పరిస్థితి చూస్తే పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన చెందుతున్నారు. ఎకరానికి నాలుగు నుంచి ఐదు టన్నులు మామిడి దిగుబడి కావలసి ఉంది. ప్రస్తుతం దిగుబడి కి పరిస్థితులు అనుకూలంగా లేవని రైతులంటున్నారు. టన్ను మామిడి కాయలకు 30 నుంచి 40 వేల వరకు గతంలో ధర పలికేది. ప్రస్తుతము తెగుళ్ల బారిన మామిడి తోటలు పడడంతో మద్దతు ధర కూడా తగ్గే అవకాశం కనిపిస్తుంది. కొందరు రైతులు రెండు నుంచి మూడు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి మామిడి తోటలను కౌలుకు తీసుకున్నారు. పూతకు ముందే చీడపీడలు ఆశించడంతో మందులు పిచికారి చేశారు. పూత సమయంలో నల్లి బూజు ఆశించాయి. సస్యరక్షణ చర్యలు చేపట్టారు. ఎక్కువ శాతం పోతా చిగురుగా మారింది. కాసిన ఖాతాలో అధిక భాగం పిందే దశలోనే పండుగ మారి రాలిపోతుంది. పూత పిందె నిలవడానికి వేలాది రూపాయలు వెచ్చించి మందులను పిచికారి చేసిన ప్రయోజనం లేకుండా పోతుందని ఇప్పటికే 70!! మేరకు పూత పిందె రాలిపోయిందని ఆవేదన చెందుతున్నారు. పూత పిందె రాలకుండా ఉండేందుకు ఏ ఏ మందులు ఏ మోతాదులో పిచికారి చేయాలో ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. మోనో పొటాషియం, ఫాస్పేట్, పొటాషియం నైట్రేట్, జింక్ సల్ఫేట్ తదితర మందులను నీటిలో కలిపి పిచికారి చేయాలని అధికారులు పేర్కొన్నారు. కాయ ఎదుగుదల సమయంలో ఏ ఏ చర్యలు చేపట్టాలో వివరిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలుచోట్ల అకాల వర్షాలు కురుస్తున్నాయి. వడగండ్లు పడుతున్నాయి. ఈదురుగాలను కూడా మునుముందు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మామిడి తోట లు మరింత దెబ్బ తినే అవకాశం ఉంది. ఈ క్రమంలో రైతులు కోలుకోలేని పరిస్థితి నెలకొంటుంది. ప్రతి సంవత్సరం రైతులు తీరా పంట చేతికి వచ్చే సమయానికి ఏదో ఒక ఇబ్బంది ఎదురవడంతో పాలుపోని స్థితిలో రైతులు ఉంటున్నారు. పలుచోట్ల ఉద్యానవన శాఖ అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో రైతులే తోచిన సూచనలు సలహాలతో తెగుళ్ల నివారణకు మందులను పిచికారి చేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా మామిడి మరింత ప్రియం కానుంది. గత సంవత్సరం కూడా మామిడి ధరలు ఆకాశాన్ని ఉంటాయి. మార్చి నెల గడుస్తున్నప్పటికీ మామిడి చెట్లకు పూత పిందె రాలిపోతుండడంతో మామిడికాయలపై గీతలు పడుతుండడంతో దిగుబడి తగ్గనుంది. దీంతో మామిడికాయలు, పండ్లకు మరింత గిరాకీ పెరుగుతుంది. ధరలు సామాన్యుడికి అందు బాటులో లేకుండా పోతాయి. వేసవిలో ఎక్కువ శాతం మంది మామిడి కాయలతో మామిడి పచ్చడి పెట్టుకుంటారు. మామిడి పండ్లను ఇష్టంగా తింటారు. ఈ ఏడాది మామిడి పండ్లు సంతృప్తిగా తింటామా అనే సందేహము ప్రజల నుండి వ్యక్తం అవుతుంది. ఏది ఏమైనప్పటికీ మామిడి తోటల రైతుల పరిస్థితి అయోమయంగా ఉన్నందున సంబంధిత శాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి తెగుళ్ల నివారణకు సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు పూత పిందె రాలకుండా తీసుకోవాల్సిన చర్యలను రైతులకు సూచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆయకట్టులో ఊపందుకున్న వరి కోతలు

### (మొదటి పేజీ తరువాయి..)

ఇదే అదునుగా భావించి మిల్లర్లు ఒకేసారి ధాన్యం రేటును తగ్గించారు..... ఇక కొంతమంది రైతాంగం ఆరబోసిన ధాన్యం అకాల వర్షాలు కురిస్తే తమ పరిస్థితి ఏమిటని ఆందోళన చెందుతున్నారు..... ఇదిలా ఉండగా మబ్బులు కమ్ముతున్నట్లు కనిపిస్తుండడంతో ఆయకట్టులో వరి కోతలు ఊపందుకున్నాయి..... దీంతో ఎక్కడ చూసినా ధాన్యం ట్రాక్టర్లు కనిపిస్తున్నాయి..... ధాన్యం బ్రోకర్ల ఆఫీసుల ముందు....... మిల్లుల ముందు బారులు తీరాయి.... మొత్తానికి ఆయకట్టు రైతాంగం అకాల వర్షాల భయం.... రోజుకో తీరుగా మారుతున్న ధాన్యం ధరలతో........ అయోమయం..... ఆందోళనల మధ్య ఆయకట్టు రైతాంగం వరి కోతలతో ముందుకు వెళుతున్నారు.......ఆయకట్టులో గత వారం రోజులుగా వరి కోతలు ఊపందుకున్నాయి. ఆయకట్టుకు రబీ సీజన్లో సమృద్ధిగా సాగర్ నీరు అందడంతో పూర్తిస్థాయిలో రైతాంగం వరి పంటలు వేశారు. గత రబీ సీజన్ కంటే ఈ ఏడాది రబీ సీజన్లో రైతాంగం పంటలు అధికంగా వేశారు. వరి కోత మిషన్లతో ఆయకట్టు ప్రాంతమైన హుజూర్నగర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. గత నెల రోజుల నుంచి ఈ ప్రాంతంలో ఉన్న వరి కోత మిషన్లతో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున హుజూర్నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చేరాయి. నియోజకవర్గంలోని హుజూర్నగర్ గరిడేపల్లి నేరేడుచర్ల పాలకవీడు మఠంపల్లి మేళ్లచెరువు చింతలపాలెం మండలాల్లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. రెండు రోజులుగా రాష్ట్రంలో అక్కడక్కడ అకాల వర్షాలు పడటంతో రైతాంగం ఆందోళన చెందుతుంది. గత రాత్రి జిల్లా కేంద్రమైన సూర్యాపేట ప్రాంతంలో అకాల వర్షం పడటంతో ఈ ప్రాంత రైతులంతా కాస్త భయపడుతూనే వరి పంట కోతలను కొనసాగిస్తున్నారు. మబ్బులు పట్టిన పరిస్థితులను గమనించిన మిల్లర్లు ధాన్యం ధరలను తగ్గిస్తున్నారని రైతాంగం ఆరోపిస్తుంది. రెండు రోజుల క్రితం వరకు క్వింటా ధర 2 వేల 480 పలకగా .... శనివారం 2 వేల 350 లకు తగ్గించినట్లు రైతులు తెలిపారు. శుక్రవారం వరకు రెండు వేల 400 నుంచి 2 వేల 500 వరకు ధర పలకగా ఒక్కరోజు తేడాతో 100 నుంచి 150 రూపాయలు తగ్గించారని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారుల గణాంకాల ప్రకారం హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో1,33,663 ఎకరాలను 70,269 మంది రైతులు వరి పంటను సాగు చేశారు. నియోజకవర్గంలోని చింతలపాలెంలో 630 మంది రైతులు 1,047 ఎకరాల్లో, మేళ్లచెరువు మండలంలో 7266 మంది రైతులు 13,215 ఎకరాల్లో, మఠంపల్లి మండలంలో 9,901 మంది రైతులు 16,238 ఎకరాల్లో, హుజూర్నగర్ మండలంలో 11,212 మంది రైతులు 21,784 ఎకరాల్లో, గరిడేపల్లి మండలంలో 19,789 మంది రైతులు 39,381 ఎకరాల్లో, నేరేడుచర్ల మండలంలో 12,455 మంది రైతులు 24,458 ఎకరాల్లో, పాలకవీడు మండలంలో 9,016 మంది రైతులు 17,536 ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. మరో 20 రోజుల్లో నియోజకవర్గాల్లో అన్ని మండలాల్లో దాదాపు వరి కోతలు పూర్తయ్యే పరిస్థితి నెలకొంది. వాతావరణం అనుకూలించడంతో ప్రస్తుత రబీ సీజన్లో దిగుబడి కూడా ఆశాజనకంగా వస్తున్నట్లు రైతులు ద్వారా తెలుస్తుంది.

**మంచి దిగుబడి వచ్చింది : సింగారెడ్డి మురళీధర్‌రెడ్డి, రైతు**

ఏడాది రబీ సీజన్లో వాతావరణం అనుకూలించడం, సాగర్ నీరు సమృద్ధిగా అన్ని సమయాలలో పంటలకు అందడంతో దిగుబడి గతంలో కంటే ఎక్కువగా వచ్చినట్లు గరిడేపల్లి మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన రైతు సింగారెడ్డి మురళీధర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుత రబీ సీజన్లో ఎకరానికి 45 బస్తాల దిగుబడి వచ్చినట్టు ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అయితే మిల్లర్లు మాత్రం రోజుకు ఒక తీరుగా ధరల విషయంలో వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులకు నష్టం జరగకుండా మిల్లర్లంతా క్వింటాకు 2,500 ధరను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## భయ్యా సన్నీ యాదవ్ పై కేసు నమోదు

### (మొదటి పేజీ తరువాయి..)

ప్రముఖులపై ఇప్పటికే పోలీసు యంత్రాంగం కేసులు నమోదు చేశారు అందులో భాగంగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్ మండలకేంద్రానికి చెందిన భయ్యా సన్నీ యాదవ్ పై బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ పై నూతనకల్ పోలీసులు మార్చ్ 5న కేసు నమోదు చేశారు కాగా భయ్యా సన్నీ యాదవ్ విదేశాలలో ఉన్నట్లు సమాచారం స్థానికుడైన భయ సన్నీ యాదవ్ నూతనకల్లో గత 25 సంవత్సరాలుగా శ్రీ వెంకటేశ్వర మెడికల్ షాపును నిర్వహిస్తున్నారు సన్నీ యాదవ్ బైక్ రైడ్స్ చేస్తూ దేశ విదేశాలను సందర్శించడం అలవాటుగా మార్చుకున్నట్లు



తెలుస్తోంది ప్రస్తుతం సన్నీ యాదవ్ విదేశాలలోనే ఉన్నట్లు తెలుస్తోంది దీంతో పోలీసులు లుక్ అవుట్ నోటీసులు శనివారం జారీ చేశారు.

## యాదాద్రి జిల్లాలో బ్లడ్ ఫ్లూ కలకలం

### 50 వేల కోళ్లు పూడ్చి వేత

### రైతుకు సుమారుగా కోటి రూపాయల నష్టం

### రంగంలోకి పశుసంవర్ధక, వైద్య ఆరోగ్యశాఖ బృందాలు

**భువనగిరి, మార్చి 22 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లాభూదానోపోచంపల్లి మండలం దోతిగూడెం గ్రామంలోని శ్రీనివాఫౌల్ట్రీఫాంలోని కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఆందోళన నెలకొన్నది. జిల్లాపశు వైద్యాధికారి జానయ్య తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.ఈ నెల 12గ్ర గామంలోని కోళ్ల ఫారంలో దాదాపు 500 కోళ్లు మృత్యువాత పడ్డాయని యజమాని సుదర్శనరెడ్డి మండల పశువైద్యాధికారులకు సమాచారం అందించారు. వెంటనే సంబంధిత అధికారులు కోళ్లఫారాన్ని సంర్శించి చనిపోయినకోళ్లను పరిశీలించిఅందులో నాలుగుకోళ్లను వెటర్నరీ బయోలాజికల్రీసెర్చ్ ఇనిస్టిట్యూట్హైదరాబాద్ కుపంపించారు. అక్కడి నుంచి మధ్యప్రదేశ్భోపాల్లోని నేషనల్‌లెవల్ హైసెక్యూరిటీ యానిమల్ డీసీజ్ కునమూనాలుపంపించారు. ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు 32 ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలుగాఏర్పడి ఫారం లోని 52వేల కోళ్లను, 17వేల గుడ్లను, 85 టన్నులదాణాను భూమిలో పాతిపెట్టారు. కోళ్ల ఫామ్ లో విధులు నిర్వహించిన వ్యక్తులకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వైద్య పరీక్షలు చేపడుతున్నారు .ఈ కార్యక్రమంలో పశువైద్యశాఖ జిల్లాఏడీలు శ్రీనివాస్, గోపిరెడ్డి, ఇందిరా, మోతీలాల్, ఆరోగ్య, రెవెన్యూ,పంచాయతీసిబ్బంది పాల్గొన్నారు.

## గుండ్రాంపల్లిలో బర్డ్ ఫ్లూ... నిర్దారించిన అధికారులు

**చిట్యాల రూరల్, మార్చ్ 22, ప్రభాతవార్త :**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ పరిధిలో బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులోని వీఎస్ఆర్ కోళ్ల ఫారంలో వారం రోజుల క్రితం సుమారు 500 నుంచి 1000 కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఈవిషయాన్ని కోళ్లఫారం యజమాని వంగోటి బాలకృష్ణారెడ్డి మండల పశువైద్యాధికారులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అధికారులు కోళ్లఫారంను సందర్శించి, మృత్యువాతపడిన కోళ్లను పరిశీలించారు. అధికారులు వాటి నమూనాలను పరీక్షల కోసం హైదరాబాద్ లోని వెటర్నరీ బయాలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (వీబీఆర్ఐ) ల్యాబ్ కు పంపించారు. పరీక్షలు చేసిన ప్రయోగశాల బృందం.. ఆకోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లు నిర్ధారించారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా వైద్య అధికారులు, సిబ్బంది మొత్తం 52 ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలుగా ఏర్పడి పీపీఈ కిట్లను ధరించి ఆకోళ్ల ఫారంలోని రెండు లక్షల కోళ్లను నిర్మూలించారు. వీటితో పాటు ఫారంలోని గుడ్లను సైతం గుంత తీసి భూమిలో పాతిపెట్టారు. బర్డ్ ఫ్లూ నివారణకు చర్యలు తీసుకుంటున్నాం...!! పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ రమేష్‌బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వీఎస్ ఆర్ కోళ్ల ఫారంలో బర్డ్ ఫ్లూ నిర్ధారణ కావడంతో ఆయన శనివారం కోళ్లఫారాన్ని పరిశీలించారు. అనంతరం ఆగ్రామంలోని పశువైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వీఎస్ఆర్ కోళ్ల ఫారంలోని కోట్లకు బర్డ్ ఫ్లూ నిర్ధారణ కావడంతో ఆ ఫారంలోని సుమారు రెండు లక్షల కోళ్లను నిర్మూలించినట్లు తెలిపారు. దీంతో పాటు కోడిగుడ్లను, మిగిలి ఉన్న కోళ్ల దానను పూడ్చి వేసినట్లు వెల్లడించారు. ఆ కోళ్లఫారంలోని షెడ్లను పూర్తి స్థాయిలో శానిటేషన్ చేసేలా యజమాన్యంకు ఆదేశించినట్లు తెలిపారు. బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయిన కోళ్లఫారం చుటుపక్కల ఒక కిలోమీటరు వరకు రెడ్ జోన్ గా ప్రకటించమన్నారు. బ్రాయిలర్ కోళ్లతో పాటుగా నాటు కోళ్లను కూడా చంపివేస్తున్నట్లు పేర్కొన్నారు. కోళ్లఫారాలను నిర్వహిస్తున్న రైతులు ఎప్పటికప్పుడు షెడ్లను, బయట నుంచి వచ్చిన వాహనాలను శానిటైజేషన్ చేసుకోవాలని సూచించారు. బర్డ్ ఫ్లూ నిర్ధారణకు గాను డివిజన్ కు ఒక ప్రత్యేక పశువైద్య బృందంను ఏర్పాటు చేసి కోళ్ల ఫారాలను తనిఖీ చేసి పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బర్డ్ ఫ్లూ రాని కోడి మాంసం ప్రజలందరూ ఎలాంటి అనుమానాలు లేకుండా నిర్భయంగా తినవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధి కారులు అభినవ్, అమరేందర్, వైద్యారోగ్య, రెవెన్యూ, పంచాయతీ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌచ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

పౌచులను ఉపయోగించాలని విద్యార్థులకు సూచించినట్లు సమాచారం. అదేవిధంగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. 151 మంది విద్యార్థులకు గాను అందరు పరీక్షకు హాజరయ్యారు. శనివారం పరీక్ష కేంద్రాల పరిసరాలు ఉన్నా పలువురినీ పోలీసు వారు స్టేషన్ కు తరలించారు. వారి వెంట సీఐ జనార్దన్ గౌడ్, మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, సిఎస్ ఉమ్మడి చిననారాయణరెడ్డి, డివో గవ్వ హిమాంత రెడ్డి, ఎస్ఐ సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

చిట్యాల, మార్చి 22, ప్రభాతవార్త

కాలేజీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నల్లగొండ డీఎస్పీ కె.శివరామిరెడ్డి తెలిపారు. శనివారం చిట్యాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లోని ఫతేపూర్ జిల్లా ఖగా మండలం రోషన్‌పూర్ గ్రామానికి చెందిన కమలేశ్‌పాల్, శివపురికి చెందిన నిర్భయసింగ్ లు గత కొద్ది రోజులుగా యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో నివాసం ఉంటూ ఐస్ క్రీములు విక్రయిస్తూ జీవిస్తున్నారు.జల్సాలకు అలవాటు పడిన వీరు ఐస్ క్రీములు విక్రయించగా వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో ఉత్తరప్రదేశ్ కు చెందిన పంకజ్ అనే వ్యక్తి ద్వారా గంజాయిని కొనుగోలు చేసి దానిని ఇక్కడ తీసుకొచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా మార్చి రోడ్డు వెంట గల దాబాల వద్ద లారీ డ్రైవర్లకు, కాలేజీ విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం ఉదయం రామన్నపేట రోడ్డులోని ఒక దాబా హోటల్ దగ్గర చిట్యాల సీఐ కె. నాగరాజు, ఎస్ఐ ఎన్.ధర్మా తమ



సిబ్బందితో నిఘా పెట్టి అనుమానాస్పదంగా తిరుగుతున్న వీరిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని తనిఖీ చేయగా కిలోన్నర గంజాయి లభించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ పాషా, మధు, మల్లేష్, ఖలీమ్, నాగరాజు లని గణేష్ లన అభినందించారు.

# గేదెల చోరీ కేసులో ఐదుగురు అరెస్ట్

వారి వద్ద నుంచి రూ. 3.20 లక్షల నగదు, 2 వాహనాలు స్వాధీనం

విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించిన ఏఎస్పి పి. మౌనిక




**దేవరకొండ, మార్చి 22, ప్రభాతవార్త:** గేదెల దొంగతనానికి పాల్పడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 3.20 లక్షల నగదు, అశోక్ లేలాండ్ దోస్త్ ప్లస్ ట్రాలీ, స్విఫ్ట్ బెలెనో కారు స్వాధీనం చేసుకున్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్పి పి. మౌనిక విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వివరాలను వెల్లడించారు. దేవరకొండ మండలం మంగలోని బావి గ్రామానికి చెందిన ఉడుత శ్రీను 3 గేదెలు, ఉడుత సైదులు 1 గేదె పోయాయని ఈనెల 1వ తేదీన దేవరకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దొంగలను పట్టుకొని విచారించారు. సూర్యాపేట జిల్లా ,కోదాడ నియోజకవర్గానికి చెందిన మహమ్మద్ మతాబ్(25), రాపాని సింహాద్రి (25), షేక్ రఫీ ( 22), షేక్ అస్లాం (22), వంటి పుల్లి అఖిల్ (21) అనే ఐదుగురు కలిసి గేదెల దొంగతనానికి పాల్పడుతున్నారని తేల్చారు. వీరిలో మొదటి నిందితుడైన మహమ్మద్ మతాబ్ 2021 నుంచి తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో గేదెల దొంగతనాలు చేస్తూ సుమారు 6 గేదెల దొంగతనాలు, 1 బైకు చోరీ కేసు ఉన్నట్లు తెలిపారు. వివిధ గ్రామాలలో గేదెలను దొంగిలించి అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి తీసుకువెళ్లి ఒంగోలు వద్ద నూతనపాడు, చిలకలూరిపేట సంతలలో అమ్ముతున్నట్లు వారు ఒప్పుకున్నట్లు ఏఎస్పి తెలిపారు, వచ్చిన సొమ్మును అందరు కలిసి పంచుకునే వారని, వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తూ మళ్లీ తిరిగి రెక్కి నిర్వహించి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు వివరించారు. ఇదే క్రమంలోనే 2 వాహనాలలో దేవరకొండకు వచ్చిన వారిని పోలీసులు అనుమానించి పట్టణంలో ముదిగొండ ఎక్స్ రోడ్ వద్ద పట్టుకొని వాహనాలను సీజ్ చేసి, వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు, కేసును చేదించిన పోలీసులను ఏఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో సీఐ నరసింహులు, ఎస్ఐలు రువ్వ కోటేష్, అజ్మీర రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుదీర్ఘ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైంది

పెద్దవూర మార్చి 22 ప్రభాతవార్త

సుదీర్ఘ పోరాటంతోనే శ్రీ వర్గీకరణ సాధ్యమైందని ఎంపిటిసిల పోరం అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పులి మాల కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని అన్నారు.పెద్దవూర మండలకేంద్రంలో జాతీయ నాయకుల విగ్రహాల కూడలి కేంద్రంగా ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఎమ్మెస్ ఎఫ్, అనుబంధ ఆధ్వర్యం లో పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లీలిశీ, లీలిశ రాష్ట్ర నాయకులు ఆడెపు నాగార్జున మాదిగ మాట్లాడుతూ "మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు.డా.బీ ఆర్ అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగగారు ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు.న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం నూతన చైతన్యంతో బలంగా చేస్తే ఏనాటికైనా విజయం



వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు.మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని ,అమరులకు జోహార్లు తెలిపారు.30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు కమిట్మెంట్ కాన్సెప్ట్ తో జాతిని విముక్తి చేయడమే లక్ష్యంగా అలు పెరుగని పోరాటాలు నిత్యం కొనసాగించాము. కనుకనే అధినేత మందకృష్ణ మాదిగ గారి ఆదేశం నాయకత్వంలో ప్రభుత్వాల మెడలు వంచి 30 సంవత్సరాలుగా నిత్యం పోరాటాలు కొనసాగించామని, ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు వివిధ విద్యార్థి సంఘ నాయకులకు ప్రజాస్వామిక వాదులకు మద్దతు పలికిన సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ కళామండలి నియోజకవర్గం అధ్యక్షులు కుక్కముడి ముత్యాలుమాదిగ, మాజీ మండల అధ్యక్షులు మల్లేపల్లి నరేందర్ మాదిగ,తరి పెద్దనాగయ్య మాదిగ, బొనిగ విద్యాసాగర్,, దున్న వెంకటేశ్వర్లు, చిలుముల వెంకన్న,, తరి శ్రీనివాస్,దీలిశ నాయకులు జిల్లా సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ కు అంతరాయం

హాలియా ప్రభాతవార్త మార్చి 22 ,

హాలియా మున్సిపాలిటీ లోని టౌన్ వన్ ఫీడర్ నందు ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ ధనరాజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టౌన్ 1ఫీడర్ కింద ఉన్న బొడ్రాయి బజార్, రెడ్డి కాలనీ, అంగడి బజార్, వీరయ్య నగర్, సాయి ప్రతాప్ నగర్, ఎమ్మెల్యే వెంచర్, ఆరు శ్రీ వెంచర్, చర్చి బ్యాక్ సైడ్ వెంచర్, ఎస్బిఐ బ్యాంక్ నందు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

# బాలనేరస్థుడికి సమాజ సేవా శిక్ష

ఎస్సై సాయి ప్రశాంత్

**ప్రభాత వార్త: తిప్పర్తి** తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో 2023లో నమోదైన రిదిది.ప్న.56/2023 కేసులో మదాసు శివ అనే బాలనేరస్థుడికి బాలల న్యాయ మండలి శిక్ష విధించినట్లు ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు. భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) లోని సెక్షన్ 324 కింద నమోదైన ఈ కేసులో బాలల న్యాయ చట్టం 2015లోని సెక్షన్ 18(1)() ప్రకారం ఈ తీర్పు వెలువడింది.శిక్షలో భాగంగా మదాసు శివ రెండు నెలల పాటు ప్రతి ఆదివారం ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు తిప్పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమాజ సేవ చేయాలి. అతను వైద్య సిబ్బందికి సహాయం అందించాలి. ఈ శిక్ష బాలనేరస్థుడిలో బాధ్యతను పెంపొందించడానికి, సమాజానికి తిరిగి ఉపయోగపడేలా చేయడానికి ఉద్దేశించబడింది అని అన్నారు

# పదో తరగతి హింది పరీక్షకు ఒక్కరు గైరాజర్

పెద్దవూర మార్చి 22 ప్రభాతవార్త

పెద్దవూర రెండు, నాగార్జునసాగర్ రెండు పరీక్ష కేంద్రాలలో నిర్వహించిన హింది పరీక్షకు 697 మంది కి గాను 696 మంది హాజరైనట్లు ఎంఈఓ తరిరాము తెలిపారు. ఒక్కరు మాత్రమే గైర్హాజరైనట్లు తెలిపారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

పెద్దవూర మార్చి 22 ప్రభాత వార్త



గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. శనివారం పులిచర్ల, కోమటికుంట తండ రెండు గ్రామపంచాయతీలలో ఎన్ ఆర్ జి ఎస్ నిధుల ద్వారా13 లక్షల రూపాయలు, సి ఆర్ ఆర్ నిధుల ద్వారా 22 లక్షల రూపాయల తో రోడ్డు శంకు స్థాపన ను మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గడ్డంపల్లి వినయ్ రెడ్డి ఏఎంసీ డైరెక్టర్ గుండెబోయిన లక్ష్మయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముని లాల్,మాజీ సర్పంచ్లు బిచ్చునాయక్,శంకర్ నాయక్, మాజీ ఎంపీటీసీ బాలాజీ నాయక్, కాంట్రాక్ట్ ఉపేందర్ రెడ్డి,హనుము,శంకర్,నాను బావోజీ, కిషన్, ఇంద్రకంటి వెంకట్ రెడ్డి, సత్యం ఆంజనేయులు గణేష్ అంజి కొండలు రామలింగం వెంకట్ ముత్యం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అద్దంకి శ్రీను మాదుగుల సైదయ్య శంకర్ నాగరాజు శివరాజు శ్రీను నాయక్ లాలా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 22



మండలంలోని బాకిగూడెం గ్రామానికి చెందిన పలువురు కుటుంబ సభ్యులను నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య శనివారం పరామర్శించారు- గ్రామానికి చెందిన వంగాల పాపమ్మ , సామ వెంకట్ రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు.అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న వంగాల ఎల్లమ్మను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలుసమర్థవంతంగా నిర్వహించాలి

*మునగాల మార్చి 22 ప్రభాతవార్త*

మునగాల మండలంలోని ఈ యాసంగి సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహించాలని తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులుఅన్నారు. శనివారం తాసిల్దార్ కార్యాలయంలో కొనుగోలు ధాన్యాల ఏర్పాటు పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వానాకాలంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మార్పులు చేర్పులు ఏమైనా ఉన్నా సోమవారం వరకు తుది జాబితా తెలపాలన్నారు. వరి కోతలు ఇప్పటికే ప్రారంభమైనందున వేగవంతంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసుకుని,



రైతులకు అవగాహన కలిగించి, కొనుగోలు ప్రారంభం చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అన్నారు .రైతులకు నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం పై అవగాహన కలిగించి, తేమ వచ్చిన వెంటనే కాటాలు వేయించి, మిల్లులకు పంపించాలన్నారు. రైతు వివరాలు ట్యాబ్లలో నమోదు చేసి, రైతులకు త్వరగా మద్దతు ధరతో పాటు బోనస్ కూడా వచ్చేలాగా సెంటర్ నిర్వాహకులు కృషి చేయాలనీ తెలిపారు. మునగాల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ కలిసి విజయవంతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమేష్ దీనదయాల్, మండల వ్యవసాయ అధికారి రాజు, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, ఐకెపి శాఖ ఏపిఎం నగేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు రేష్మ, భవాని, నాగు, సహకార సంఘాల సీఈవోలు బసవయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ



*కోదాడ, మార్చి 22, ప్రభాతవార్త:*

రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు పేర్కొన్నారు. శనివారం పట్టణంలో పేద ముస్లిం మహిళలకు సంఘ సభ్యులు, దాతలు నలజాల శ్రీనివాసరావు, ముత్తవరపు రామారావులతో కలిసి ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుల మతాలకు అతీతంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే పేద ముస్లిం మహిళలకు చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ముస్లింలకు అతి పెద్ద పండుగ అయిన రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 100 మంది పేద ముస్లిం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైటింగ్ ప్రసాద్, పోటు కోటేశ్వరరావు, సాదినేని అప్పారావు, సామినేని శ్రీనివాసరావు, కమార్ సుల్తానా, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో రజకులకు ప్రాధాన్యత కల్పించాలి

*అనంతగిరి మార్చి 22 ప్రభాత వార్త:*



రాష్ట్ర ప్రభుత్వం రజక సంక్షేమానికి మరింత బడ్జెట్ పెంచి ఈ కేటాయింపులను సవరణ చేసి రజకుల సంక్షేమానికి రూ:1000 కోట్లు కేటాయించాలను రజక సామాజిక కార్యకర్త గరిడేపల్లి రాము ఓ ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. 202506 సంవత్సర బడ్జెట్ లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ:200కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేశారు. ఉచిత విద్యుత్ పథకానికి రూ:150కోట్లు, సంక్షేమ మోడ్రన్ ధోబీఘాట్లు నిర్మాణానికి కేవలం రూ:50 కోట్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 4000 రజక సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఉన్నాయని వాటన్నిటికీ రుణాల ఇవ్వాలని తెలిపారు. రజక వృత్తిదారులు సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకోవడానికి అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కాదని తెలంగాణ రజక వృత్తి దారుల కోరుకుంటున్నారు. మారిన వృత్తి పరిస్థితిలో వృత్తిలో వచ్చిన అధునాతన మార్పుల్ని వృత్తి శిక్షణ ఉపాధి కల్పన ఆధునిక యాంత్రికరణ ధోబిఘాట్లను, నూతన డ్రై క్లీనింగ్ లాండ్రీలను నెలకొల్పడానికి ప్రభుత్వం రూ:10 లక్షల వరకు వృత్తిదారులకు ఇచ్చే విధంగా బడ్జెట్ ని పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వృత్తి పనిలోవృద్ధులు అయిన వాళ్లకి ప్రత్యేక పెన్షన్ స్కీం ఏర్పాటు చేయాలని, సామాజిక దాడులు దౌర్జన్యాలు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఏర్పాటు చేయాలనని రాము కోరారు.

## రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

*నడిగూడెం, మార్చి 22, ప్రభాతవార్త:*



సంక్షేమ పథకాల రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం ఎంపీడీవో దాసరి సంజీవయ్య కోరారు. రైతు మన్నెం సరిత సంజీవరెడ్డి ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన పశువుల కొట్టంను పంచాయతీ కార్యదర్శి ఎలుక ఉమారాణితో కలసి శనివారం ఎంపీడీవో పరిశీలించారు. గ్రామంలో ఐదుగురు రైతులు పశువుల కొట్టాల నిర్మాణాలు చేపట్టారని పనులు పూర్తయినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ ఎంపీడీవోకు వివరించారు. ఉపాధి పథకం కింద పశువుల కొట్టాల నిర్మాణం చేపడుతున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 25న జిపి కార్మికుల మహా ధర్నా ను జయప్రదం చేయండి

*మునగాల మార్చి 22 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు ఈ నెల 25న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఇందిరా పార్క్ వద్ద జరుగు మహా ధర్నా నీ జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం పిలుపునిచ్చారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం నందుఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జరుగు మహా ధర్నా కార్యక్రమ లేఖను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా గ్రామ పంచాయితీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వేతనాలు పెంచాలని, పెండింగ్ లో ఉన్న వేతనాలను ఇవ్వాలని అన్నారు .జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీల న్నింటిని కొనసాగించాలన్నారు. డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపి జిల్లా ఉపాధ్యక్షురాలు బందారు గురవమ్మ, మండల అధ్యక్షులు ఎల్ నాగార్జున, ఎం . వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పరిశీలన



*నడిగూడెం, మార్చి 22, ప్రభాతవార్త:*

ఉపాధి కూలీలు వంద రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో దాసరి సంజీవయ్య తెలిపారు. నడిగూడెంలో ఉపాధి కూలీలు చేస్తున్న పనులను శనివారం పరిశీలించారు. ఎండల తీవ్రత పెరుగుతున్నందున పని ప్రదేశంలో పనులు చేసేటప్పుడు కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పనులు వేగవంతం చేయాలన్నారు. అర్హులు అందరికీ జాబ్ కార్డ్స్ అందజేసి పనులు చేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ ఉన్నారు.

## ఏఐఎస్ఎఫ్ నాయకుల అరెస్ట్ సరైంది కాదు

*మునగాల మార్చి 22 ప్రభాతవా ర్త*




రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శనివారం చలో అసెంబ్లీ కార్యక్రమానికి సిద్ధమవుతున్న స్థానిక ఏఐఎస్ఎఫ్ నాయకులు ముందస్తుగా అరెస్టు చేయడానికి ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి సిహెచ్ సీతారామ్ తీవ్రంగా ఖండించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఏఐఎస్ఎఫ్ నాయకుల్ని చలో అసెంబ్లీ కార్యక్రమానికి తరలి వెళ్తున్నారన సమాచారంతో స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్, ట్రైనీ ఎస్సై గోపాల్ రెడ్డి తన సిబ్బందితో ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులకు సీతారాం మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్న చేతలు మాత్రం గడపకూడా దాటడం లేదని అన్నారు .ఊకదంపుడు ఉచిత ఉపన్యాసాలు తప్ప రాష్ట్ర విద్యార్థి లోకానికి ఒరిగిందేమీ లేదన్నారు, రాష్ట్ర విద్యారంగానికి అతి తక్కువ నిధులు కేటాయించి ఏ రకంగా కార్పొరేట్ స్థాయి విద్యను పేద విద్యార్థులకు అందిస్తారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు, విద్యార్థి ఉద్యమాలన్న, ప్రజా పోరాటాలు అన్నా రేవంత్ రెడ్డికి భయమని అందుకే రేవంత్ రెడ్డి ఉద్యమాలకు సిద్ధమవుతున్న విద్యార్థులను ముందస్తుగానే పోలీసులని ఉపయోగించి అరెస్టు చేస్తున్నారని, అయినా విద్యార్థి ఉద్యమాలను ఏ పోలీసులు లాఠీలు అరెస్టులు కేసులు భయపెట్టలేదని హెచ్చరించారు, అరెస్ట్ అయిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, కార్యదర్శి జి బుచ్చిబాబు, రుద్ర యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, మార్చి 22, ప్రభాతవార్త:*

జిల్లాలోని ఎస్సి కులానికి చెందిన అర్హులైన విద్యార్థులు 202425 విద్యా సంవత్సరానికి సంబంధించి అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం కింద ఉపకార వేతనాలను పొందేందుకుగాను దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె. లత తెలిపారు. మే 19వ తేదీలోగా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ఎస్సీ విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు.

## కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు

*నడిగూడెం, మార్చి 22, ప్రభాతవార్త:*

జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం హిందీ పరీక్ష జరిగింది. జిల్లాలో11,901 మంది విద్యార్థులకు గాను11,876 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. 25 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదు. ముగ్గురు ప్రైవేటు అభ్యర్థుల గాను ఇద్దరు విద్యార్థులు హాజరుకాగా ఒకరు హాజరు కాలేదు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ నాలుగు స్క్వాడ్ బృందాలు జిల్లాలోని 33 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. కలెక్టర్ ఒక పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి పరిస్థితి సమీక్షి ంచారు. జిల్లావ్యాప్తంగా పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు తెలిపారు.

## వారోత్సవాలను విజయవంతం చేయాలి

*నడిగూడెం, మార్చి 22, ప్రభాతవార్త:*

నెల 23 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ నాయకులు కోరారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయాలన్నారు. వారి పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం కావాలన్నారు. భగత్ సింగ్ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో సభలు నిర్వహించాలని ఉద్యమాల్లో ఆయన నిర్వహించిన పాత్రను ప్రజలకు తెలియజేయాలన్నారు.

## వేతనాలు పెంచాలి

*నడిగూడెం, మార్చి 22, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వివోఏలకు వేతనాలు నెలకు 20 వేల రూపాయలు అందజేయాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని మరోవైపు పెట్రోల్ డీజిల్ గ్యాస్ తదితర ధరలు పెరగడంతో సామాన్యుల జీవనము భారంగా తయారైన నేపథ్యంలో వేతనాలను పెంచాలన్నారు. ప్రభుత్వము వివో ఏలకు ఇచ్చిన హామీ అమలు చేయడంలో విఫలమైందన్నారు. పనికి తగిన వేతనం ఇవ్వకపోవడం శ్రమ దోపిడీ అన్నారు. వారి సమస్యలు పరిష్కరించేంతవరకు ఆందోళన చేస్తామన్నారు.

## గ్రామీణ రహదారుల వెడల్పు అంశంపై పలు సూచనలు

.....ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు,22మార్చి,ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారుల వెడల్పు అంశంపై అసెంబ్లీలో మంత్రి సీతక్క చాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పలు విషయాలు చర్చించారు. గ్రామాలలో పెరుగుతున్న వాహనాల రద్దీ నేపధ్యం లో రహదారులను 3.5నుండి 5.5 మీటర్ల వరకు పెంచాలని ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.సిఎం ఈ విషయంపై సానుకూలంగా స్పందించి, సంబంధితశాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ,ఇందులో భాగంగానే పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కతో జరిగిన సమావేశంలో రహదారుల వెడల్పు విషయంలో ఆయన చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రోడ్లను 3.5 మీటర్లనుండి 5.5 మీటర్ల వరకు వెడల్పు పెంచుతూ,దానికి సంబంధించిన ప్రపోజల్స్ సిద్ధం అయ్యాయని,త్వరలో టెండర్‌లు పిలుస్తామని మంత్రి వెల్లడించారు.ఈ విషయంపై సంబంధితశాఖ అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు.

## చండూరులో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలి

....న్యాయవాదుల వినతి



**చండూరు,22మార్చి,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆ ప్రాంత న్యాయవాదులు నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజుకి వినతి పత్రం అందజేశారు. గత 20ఏళ్ల క్రితం చండూరుకు కోర్టు మంజూరు అయినప్పటికీ నేటికీ ఏర్పాటు కాలేదు.నాంపల్లి,మర్రిగూడ మండలాలకు చెందిన ప్రజలు దేవరకొండకు,గట్టుప్పల, మునుగోడు, చండూరు ప్రజలు నల్లగొండకు వెళ్లాల్సి వస్తోంది.దీంతో దూరభారం తప్పడంలేదు. నిజానికి కోర్టు ఏర్పాటుకు చండూరు అన్ని విధాల అనువుగా ఉంది. గుర్రంపోడు, నాంపల్లి, మునుగోడు,మర్రిగూడెం మండలాలకు చండూరు అతి తక్కువ దూరంలో ఉన్నదికనుక కోర్టు ఏర్పాటుకు అనువైన స్థలాలు కూడా ఉన్నాయని, ఇక్కడే కోర్టు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం చండూరు రెవెన్యూ డివిజన్‌గా మారింది. చండూరు అన్నివిధాల అర్హతగా ఉన్నప్పటికీ దీనికంటే ముందు మరికొన్ని ప్రాంతాల్లో సైతం కోర్టులు ఏర్పాటు అయ్యాయి. ఇప్పటికైనా కోర్టు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గుర్రం వెంకట్‌రెడ్డి,డోలె నర్సా జి,అయితగోని లాల్ బహదూర్ గౌడ్,బొమ్మరబోయిన వెంకన్న,భువనగిరి రవి,ఆవుల ప్రేమ్ సుందర్,గంజి వెంకటేశ్వర్లు,ఏలె గీత,బరిగల నగేష్,మోర ప్రవీణ్ కుమార్,రమేష్,బొబ్బల స్వామినాథ,బరిగల వెంకటేష్, రవి,ఏల వెంకటేశ్వర్లు,భావన ఋషి,మట్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

కట్టంగూర్,మార్చి 22, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు పారితోషికాల స్థానంలో రూ.26 వేలను కనీస వేతనంగా నిర్ణయించాలని, ఆశాలను మూడవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆశ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టంగూర్లో నిరసన కార్యక్రమంలో పాల్గొని వెంకటమ్మ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించి కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని, ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల వైద్యాధికారి బి.శ్వేతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చెరుకు జానకి, యూనియన్ మండల అధ్యక్షులు చౌగోని ధనలక్ష్మి, మండల నాయకులు పుష్పాంజలి, అబ్బగోని సంతోష, రేణుక, జ్యోతి, సంధ్య, శైలజ, శోభ, గాజుల శ్రీదేవి, పద్మవతి, అనిత సునీత ధనమ్మ, అయితగోని విజయలక్ష్మి, మంగమ్మ, భారతి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కళ్లజోళ్ల పంపిణి

చండూరు,22మార్చి,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో గత నెల 23వ తేదీన ప్రజలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యక్తిగత కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు.కాగా శనివారం స్థానిక రహదారిబంగ్లా ప్రహరీలో చండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేయించుకున్నవారికి కళ్లజోళ్ల పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు,కల్మికొండ జనార్ధన్,నల్లగంటి మల్లేశం,కారింగు రామ్మూర్తి,గండూరు జనార్ధన్, భూతరాజు దశరథ,కల్లెట్ల మారయ్య,మాస కృష్ణ,ఇరిగి వెంకటేశం,ఇరిగి చరణ్,ఇరిగి శంకర్,నల్ల సత్యనారాయణ, జులూరు వెంకటేశం, రాజేంద్రప్రసాద్, జావిద్,ఖలీల్,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గోపగోని సత్తయ్య చిరస్మరణీయులు

**చిట్యాల రూరల్, మార్చ్ 22, ప్రభాతవార్త :** కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి నిరంతరం ప్రజా ఉద్యమాల్లో ముందు నడిచిన కామ్రేడ్ గోపగోని సత్తయ్య చిరస్మరణీయులని గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బొడిగె సైదులు అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్, సీపీఐ సీనియర్ నాయకులు గోపగోని సత్తయ్య 25వ వర్ధంతిని ఆపార్టీ గ్రామశాఖ ఆధ్వర్యం లో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైకుంఠ దామంలోని సత్తయ్య స్మారక స్థూపం వద్ద ఆపార్టీ గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులతో కలిసి ఆయన పూల మాలలు వేసి అంజలి ఘటించి మాట్లాడారు. పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడేది కమ్యూ నిస్టులు అన్నారు. గుండ్రాంపల్లిలో ఎంతో మంది విద్యార్థి, యువకులను చైతన్యవంతులను చేసి ప్రజా ఉద్యమాల వైపు నడిపించిన గొప్ప నాయకుడు సత్తయ్య అని పేర్కొన్నారు. ఉప సర్పంచిగా గ్రామాభి వృద్ధిలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సత్తయ్య ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడతామని, ఆయన చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గోపగోని సరస్వతి, సీపీఐ మండల మాజీ కార్యదర్శి జిల్లా లక్ష్మయ్య, సీనియర్ నాయకులు బొడిగె బక్కశెట్టి, ఏర్పుల రాములు, జిల్లా యాదయ్య, బొబ్బల శంకర్ రెడ్డి, గోపగోని శేఖర్, జిల్లా లింగస్వామి, సీమ వెంకటేశం, బొడిగె లింగస్వామి తదితరులున్నారు




## కాన్షీరాం 91వ జయంతిసభ విజయవంతం చేయాలి

.....ధర్మసమాజ్ పార్టీ



**చండూరు,22మార్చి,ప్రభాతవార్త:** ఈ నెల 23న హోలియా పట్టణ కేంద్రంలో జరిగే కాన్షీరాం 91వ జయంతి సభను విజయవంతం చేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు నేరెళ్ల లింగయన్ పిలుపు నిచ్చారు. బిసి,ఎస్సీ,ఎస్టీ రైట్స్,రాజ్యాధికార సాధన జెఏసి ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం చండూరు పట్టణ కేంద్రంలో జయంతిసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎస్‌పి మండల అధ్యక్షులు ఇరిగి శంకర్,ప్రధాన కార్యదర్శి,దామెర శ్రీశైలం, ఉపాధ్యక్షులు పొట్టిపాక సుమన్, కార్యవర్గ సభ్యులు మహేష్,గాదపాక రాజ్‌కుమార్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ పంపు సెట్ మంజూరు

చండూరు,22మార్చి,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలోని 5వ వార్డులో ఎండాకాలంలో నీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా గ్రామంలో మోటార్ పంప్‌సెట్ ఏర్పాటు చేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు, అంగడిపేట గ్రామప్రజలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కోరడంతో ,వెంటనే స్పందించిన ఆయన తన ఎస్‌డిఎఫ్ నిధులనుండి తక్షణమే పంప్‌సెట్ మంజూరు చేశారు.శనివారం పంప్‌సెట్ ఫిట్ చేసి నీరు పోయించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు,నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,ట్రస్మా జిల్లా అధ్యక్షులు డా.కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు,కల్మికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేశం, సంకోజు బ్రహ్మం,కారింగు రామ్మూర్తి,గండూరు జనార్ధన్, ఇరిగి వెంకటేశం ,అందిర్క రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## చండూరు సిఐ ఆదిరెడ్డికి సన్మానం



**చండూరు,22మార్చి,ప్రభాతవార్త:** నూతనంగా వచ్చిన చండూరు సిఐ ఆదిరెడ్డిని శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సి పాలిటీ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్ధన్,నల్లగంటి మల్లేష్, సంకోజు బ్రహ్మం, కారింగు రామ్మూర్తి, గండూరి జనార్ధన్,ఇరిగి వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

# స్వయంపాలనతో నాయకత్వ లక్షణాలు పెంపు





**సౌమ్య విద్యామందిర్ ఏపూర్‌లో ఉత్సాహంగా స్వయం పరిపాలన**

**విద్యార్థులే గురువులు, అధికారులు, పాలకులుగా**

**చిట్యాల రూరల్, మార్చ్ 22, ప్రభాతవార్త :** బాల్యదశలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి స్వయంపాలన అలంబనగా నిలుస్తోందని ఎస్.వి.ఎం పాఠశాల కరస్పాండెంట్ తాటి సోమలింగం, ప్రిన్సిపల్ బొడిగె రవీందర్ పేర్కొన్నారు. చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ (ఎస్.వి.ఎం) పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని విద్యార్థులు బుధవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థు లు ఉదయం నుండి సాయంత్రం వరకు ఒకరోజు అధికారులు, రాజకీయ నాయకులు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులుగా తమ హావభావాలతో అలరించారు. కరస్పాండెంట్ గా బచ్చగోని రితిక, ప్రిన్సిపల్ గా పాలెం భూమిక, జిల్లా పాలనాధికారిగా సురిగి హేమల్, విద్యాశాఖ మంత్రిగా తర్ర ఉదయ్, పంతంగి లాస్య, ఎమ్మెల్యేగా బొడిగె ఆకాష్, జడ్పీ చైర్మన్ గా పాలెం అక్షిత, జిల్లా విద్యాధికారిగా సిలివేరు సాహిత్, జిల్లా ఉప విద్యాధికారిగా సురిగి విమల్, మండల విద్యాధికారిగా మునుకుంట్ల జీవన్, ఎంపీడీవోగా కొడతం శ్రావ్య, ఎంపీపీగా ఉమ్మెంతల దీపిక తమ విధులను నిర్వర్తించి పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు. ఉపాధ్యా యులుగా అర్చన, రిత్విశ్రీ, రితిక, ఖుషి, పవన్, లోహిత్, నందితారాధ్య, శ్రీహస్వి, శాన్వి, శాన్విక, చైతన్య, తన్వీశ్రీ, హాన్విక, రవీంద్ర తేజ్, ఆరాధ్య, ప్రజ్ఞశ్రీ, ధన్యశ్రీ, శ్రీఖర్, లిఖిత, శ్రీతేజ్, రక్షిత్, బిందు ప్రత్యేక అలంకరణలో ఉపాధ్యాయులను అనుకరిస్తూ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించిన తీరు ఆకట్టుకుంది. వివిధ హోదాల్లో విద్యార్థులు విధులు నిర్వహించడం చూసిన వారి తల్లిదండ్రులు మురిసిపోయారు. తమకు చదువు చెప్పిన టీచర్ల ముందే ఉపాధ్యాయుల, పాలకుల అవతారం ఎత్తారు. ఉపాధ్యాయులు వారిలోని ప్రతిభ నైపుణ్యాలను, వెలికి తీశారు. రాజకీయ నేతల పాత్రలో ఉన్న విద్యార్థులు ప్రత్యేక వాహనాలలో పాఠశాలకు చేరుకున్నారు. ఎమ్మెల్యేగా వ్యవహరించిన బొడిగె ఆకాష్ భారీ కాన్వాయ్ లో పాఠశాలకు చేరుకోగా విద్యార్థులు పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అంఫేజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో మనో వికాసానికి, నాయకత్వ లక్షణాలు పెంపొందడానికి ఉపయోగ పడతాయని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంత జఠిలమైందో ఒకరోజు అనుభవంలో నేర్చుకున్నామని విద్యార్థులు తమ అనుభవాలను తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈకార్య క్రమంలో ఉపాధ్యాయులు సిలివేరు నరేష్, ఉమ్మెంతల ఉమాశంకర్, యాకారి యాదయ్య, కోనేటి యాదగిరి, బండ శేఖర్, జవాజి మమత, సుక్క కవిత, చెడుబుద్ధి విష్ణు, మొహమ్మద్ జావేద్, పి. రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలి

**సీపీఎం చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి**



**చిట్యాల రూరల్, మార్చ్ 22, ప్రభాతవార్త :** గుండ్రాంపల్లిలో 65వ నెంబర్ జాతీయ రహదారి పక్కన సర్వీసు రోడ్డుకు ఇరువైపులా దీర్ఘకాలికంగా అసంపూర్తిగా ఉన్న మురుగుకాల్వల నిర్మాణ పనులను తక్షణమే చేపట్టి, మురుగునీరు సక్రమంగా పారేందుకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా కాపాడాలని సీపీఎం చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ప్రజా సమస్యలను గుర్తించేందుకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం సర్వే నిర్వహించిన సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయ రహదారి 65 విస్తరణలో భాగంగా సుమారు 15ఏళ్ల క్రితం కోల్పోయిన మురుగు కాల్వల నిర్మాణాలు పునఃనిర్మాణం చేపట్టక నిరక్ష్యంగా వ్యవహరించడంతో నిత్యం నివాసాల నుండి వచ్చే వ్యర్థాలతో పాటు, చిన్నపాటి వర్షానికే నీరు నిలిచి దోమలు, దుర్గంధంతో వెలదజల్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు, అనారోగ్యం సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయాన్ని గతేడాది జులై 8న గ్రామానికి వచ్చిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సీపీఎం పక్షాన వినతిపత్రం అందజేయగా.. సానుకూలంగా స్పందించిన మంత్రి కాల్వల నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఏడాది గడిచిన సమస్యకు పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా మంత్రి వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సీవరేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, గ్రామస్తులు మారగోని మారయ్య, బత్తుల నరసింహా, కొయగూర మార య్య, రాచకొండ ఐలయ్య, కంకల సత్తమ్మ, మమత, బండ మంగమ్మ, లక్ష్మి ప్రసన్న, నవీన్, బొడిగె వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సెమినార్లు కృత్రిమ మేధ పై ఎంజియూ విద్యార్థుల పరిశోధన పత్రాల సమర్పణ



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 22** మహాత్మ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ డిగ్రీ కళాశాల వర్గల్ సిద్దిపేట జిల్లా వేదికగా కృత్రిమ మేధపై జరిగిన రెండు రోజుల జాతీయ స్థాయి సెమినార్లో ఎంజీయూ ఇంజనీరింగ్ విద్యార్థులు పరిశోధన పత్రాలు సమర్పించారు. ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విభాగ విద్యార్థులు గంజి పవన్, షేక్ షరీఫ్,వేల్పుల వెంకట పవన్ కుమార్,దొడ్డి సందీప్ కృత్రిమ మేదపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సెమినార్ చర్చ అంశాలను వివరించారు.ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ కృత్రిమ మేధ పరిశోధనకు మరియు వినియోగానికి మంచి అవకాశాలు ఉన్నట్లు ఇంజనీరింగ్ విద్యార్థులు వాటిపై మరింత దృష్టి సారించి మెరుగైన అవకాశాలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విభాగ అధిపతి జయంతి విద్యార్థులతో ఉన్నారు.

## గోమాతను దర్శించుకుని ఆశీస్సులు పొందిన ఎస్సై

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 22*



నార్కట్‌పల్లి మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తూ అందరి మన్ననలను అందుకుంటున్న ఎస్సై క్రాంతి కుమార్ శనివారం నానాపురం ముద్ద శంభులింగేశ్వర స్వామి దేవాలయ అర్చకులు సైదాచార్యుల ఇంటివద్ద ఉన్న గోమాత గౌరిని దర్శించుకుని గోమాత ఆశీర్వాదాలు పొంది ఆనందం వ్యక్తం చేశారు.ప్రతీ ఒక్కరికీ మానసిక ప్రశాంతత గోమాత వద్ద లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గోమాత సేవకులు బైరోజు సతీష్ పాల్గొన్నారు.




## నకిరేకల్ లో ఘనంగా శాలివాహన 1947వ జయంతి ఉత్సవాలు

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 22*



ప్రథమాంధ్ర పాలకుడు నవీన శకసృష్టి కారకుడు శాలివాహన చక్రవర్తి 1947 వ జయంతి కార్యక్రమం నకిరేకల్ పట్టణ శాలివాహన జయంతి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ప్రతిష్ఠాన పురాన్ని రాజధానిగా చేసుకొని సుపరి పాలన అందించి శాలివాహన శకాన్ని సృష్టించిన శాలివాహన చక్రవర్తిని స్ఫూర్తిగా తీసుకొని కుమ్మరులంతా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం శాలివాహన జయంతి ని అధికారికంగా నిర్వహించా లని నకిరేకల్ లో కుమ్మర్ల కు కనీసం సంఘ భవనం లేదని మునిసిపల్ చైర్మెన్ చొరవ తీసుకొని కుమ్మర పారిశ్రామిక శిక్షణా సంస్థను ఏర్పాటు చెయ్యాలని నకిరేకల్ కుమ్మర్లు కోరారు చైర్మన్ తో పాటు హాజరైన కౌన్సిలర్లు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూజర్ల శంబయ్య మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్ గాజుల సుకన్య శ్రీనివాస్ వ్యాసారపు వెంకన్న గడ్డం స్వామి బానోతు వెంకన్న వీరు లింగాల మరియు శాలివాహన నాయకులు చేతరాజు వెంక టేశ్వర్లు వేమవరపు నరసింహ శేషరాజుపల్లి వీరస్వామి దొమ్మాటి సైదులు ఆరూరి వెంకటేశ్వర్లు నడికుడి ఉమారాణి వెంకటేశ్వర్లు ఏరుకొండ వెంకన్న గంగాధర్ పద్మ గంగాధర్ యోగానందం గంగాధర్ భద్రయ్య నరసింహ ఘర్షకోటి సైదులు సుగ్రీవులు సా కుంట్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆఫీస్ ముట్టడి

**పాల్గొన్న మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్**




**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 22** బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తానని పార్లమెంటులో బిల్లు పాస్ చేసి అమలు చేయకుండా పక్కనపెట్టి డీలిమిటేషన్ పేరుతో మరొకసారి మోసం చేయాలని చూస్తున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈరోజు హైదరాబాదులో తెలం గాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు నాయ కత్వాన రాష్ట్రవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ నాయకులు మహిళలు కదిలి వచ్చి బిజెపి ఆఫీసు ముట్టడి, తదనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ తగలబెట్టిన కార్యక్రమంలో పాల్గొ గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్




# బుద్ధ వనాన్ని సుదర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎస్పీ శరత్ చంద్ర పవార్





*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 22*

ఈ సంవత్సరం మే నెల లో హైదరాబాదులో నిర్వహించనున్న ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే పోటీదారులు బుద్ధవనాన్ని సందర్శించే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర పర్యటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఇందుకుగాను బుద్ధవనంలో అవసరమైన ఏర్పాట్ల నిమిత్తం శనివారం ఆయన నాగార్జున సాగర్ సమీపం లోని బుద్ధవనం లో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పీ శరత్ చంద్ర పవార్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. సమీక్ష అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మేలో నిర్వ హించనున్న ప్రపంచ సుందరి పోటీల సందర్భంగా పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన పోటీదారులు ధ్యానం నిమిత్తం బుద్ధ వనాన్ని సందర్శించే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల ఇక్కడ ఏర్పాట్ల నిమిత్తం సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. వారు బుద్ధవనం తోపాటు,విజయ విహార్, నాగార్జున సాగర్ డ్యాం ను సందర్శించే అవకాశం ఉందని అన్నారు. వివిధ దేశాల నుండి వచ్చిన వారందరికీ బుద్ధవనాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా, ధ్యాన కేంద్రంగా చూపించడంతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా బుద్ధవనం పేరు, ప్రతిష్టలు చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు . ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొని ఇక్కడికి సందర్శనకు వచ్చే వారికి గద్వాల, పోచంపల్లి వంటి చీరల ప్రాముఖ్యత, తెలంగాణ టూరిజం ,చేతివృత్తులు, కలంకారీలు, తెలంగాణ సంస్కృతి, సాంప్ర దాయాలను చాటి చెప్పే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు .

అంతకుముందు ఎమ్ డి జిల్లా కలెక్టర్ ,ఎస్పీ,పర్యాటక శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖ ల అధికారులతో బుద్ధవనం సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. మే 7 నుండి 31 వరకు హైదరాబాదులో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయని, మే 12న బుద్ధపూర్ణిమ సందర్భంగా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం లో నిర్వహించే కార్యక్రమాలతో పాటు ధ్యానం లో పాల్గొనేందుకు ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొన్న వారు రానున్నట్లు తెలిపారు. సుమారు 140 దేశాల నుంచి 140 మంది ప్రపంచ సుందరి పోటీలలో పోట ీదారులు పాల్గొంటున్నారని, ఆసియా ఖండం నుంచి సుమారు 30 మంది పాల్గొంటు న్నట్లు ఆయన వెల్లడించారు .మే 12 న బుద్ధపూర్ణిమ సందర్భంగా వీరు ధ్యానంలో పాల్గొనే నిమిత్తం 140 మంది లేదా ఆసియా ఖండానికి చెందిన 30 మంది ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులతో కోరారు. మే 12 న వీరు హైదరాబాద్ నుండి బయలుదేరి విజయ విహార్ చేరుకొని బుద్ధవనాన్ని సందర్శిస్తారని, బుద్ధ వనంలో బుద్ధ చరితవనం సందర్శన తర్వాత బుద్ధ స్తూపాన్ని సందర్శించి అక్కడ ధ్యానం చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని, కళాకారులతో స్వాగత కార్యక్రమం, డ్రోన్ షో వంటివి ఏర్పాటు చేయాలని, ఆరోజు అటవీ శాఖ ద్వారా బుద్ధ వనంలో మరింత పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు ఏర్పాటు చేయాలని చెప్పారు. బుద్ధ వనం సందర్శించే ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొన్న వారందరికీ అవసరమైన రాత్రి భోజనం, వసతి సౌకర్యాలు అన్నిటిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని, ఇందుకు సమగ్రంగా ప్రణాళిక రూపొందించాలని కోరారు. బుద్ధవనం మినీ కాన్ఫరెన్స్ హాల్లో జనరేటర్, ఏసీలు ఏర్పాటు చేయాలని, తెలంగాణ పర్యాటకాన్ని తెలిపే విధంగా వీడియో షో ఏర్పాటు చేయాలని, డ్రోన్ షో ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లా డుతూ మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొని ఇక్కడికి వచ్చే వారందరికీ అవసరమైన ఏర్పాట్లను రెవెన్యూ యంత్రాంగం తరఫున చేస్తామని, వారికి అవసరమైన వసతి, సౌకర్యాలు కల్పిస్తామని, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఇంచార్జ్ గా ఉంటారని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ బుద్ధ వనం సందర్శించే ప్రపంచసుందరి పోటీదారులందరికి పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తామని, ఆరోజు బుద్ధ వనం వచ్చే వారికి పాసులను జారీ చేయడంతో పాటు, పోలీస్ సెక్యూరిటీని, అంబులెన్స్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ఎండి, జిల్లా కలెక్టర్, ఎస్పీలు బుద్ధ చరిత వనం, బోటింగ్ పాయింట్, నాగార్జున సాగర్ డ్యాం, తదితరాలను సందర్శించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఏ ఎస్ పి మోనిక, బుద్ధ వనం ఓఎస్డి సుబాన్ రెడ్డి,పురావస్తు శాఖ కన్సల్టెంట్ శివ నాగిరెడ్డి , పర్యాటకశాఖ జనరల్ మేనేజర్లు నార్యప్రకాష్, ఇబ్రహీం, వర్యాటకశాఖ ఇంజనీరింగ్ అధికారులు, అటవీశాఖ అధికారి సంగీత ఇతర శాఖల అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు, ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 22** శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన వయో వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమె (74) మంది దివ్యాంగుల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు ఈ దరఖాస్తులలో గతంలో జారీచేసిన సదరం సర్టిఫికెట్లను ప్రీ అసెస్మెంట్ చేయించాలని ,పెన్షన్లు మంజూరు చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోగా, వయోవృద్ధులు తమ పిల్లల నుండి పోషణ భత్యం ఇప్పించాలని, తల్లిదండ్రులను చూసే విధంగా ఇదివరకు ఇచ్చిన ఉత్తర్వులు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రజావాని ద్వారా వచ్చిన దరఖాస్తులు తిరిగి రాకుండా సమస్యను పరిష్కరించాలని చెప్పారు. కొంతమంది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని, వారికి సమయం పడుతుందన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. దివ్యాంగులు తప్పనిసరిగా ప్రతినెలా పింఛన్ తీసుకోవాలని ,3 నెలలకు మించి పెన్షన్ తీసుకునేందుకు రాకపోతే పెన్షన్ ఆగిపోతుందని, పెన్షన్ పొందుతున్న వ్యక్తి జీవించి ఉన్నట్లు నిర్ధారణ అవసరమని, అందువల్ల తప్పనిసరిగా పెన్షన్ తీసుకోవాలని కోరారు. జిల్లా అధికారులు,ఆర్డీవోలు దరఖాస్తు పై స్పెషల్ గ్రీవెన్స్ అని రాస్తే త్వరగా పరిష్కారం చేయాలని అన్నారు. ఆర్డీవోలు కిందిస్థాయిలో తహసిల్దార్ కు సైతం అలాంటి ఆదేశాలు జారీ చేయాలని చెప్పారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా అధికారులు ఈ ప్రజావాణి కి హాజరయ్యారు.






# గ్యాస్ సిలిండర్ల పై ఒక్క రూపాయి అదనంగా తీసుకున్న

## గ్యాస్ ఏజెన్సీ పై కఠిన చర్యలు

### పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తాశిల్దార్ మాచన రఘునందన్



**నల్గొండ ప్రభాతవార్త మార్చి 22** నల్లగొండలో జరిగిన వినియోగదారుల సమావేశంలో మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల పై అదనంగా ఒక్క రూపాయి తీసుకున్నా.. ఒక్క ఫిర్యాదు ఇస్తే.. సదరు గ్యాస్ ఏజెన్సీ పై కఠిన చర్య తీసుకోవడం ఖాయం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తాశిల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. శనివారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన చేశారు." వినియోగదారుడు మాట్లాడుతూ 15 కిలో మీటర్లు ఉన్న గ్రామం,మా కు గ్యాస్ బండ సరఫరా చేయటానికి 65 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారు" అని ఓ వినియోగ దారుడు పౌర సరఫరాల శాఖ కు ఫిర్యాదు చేశారని రఘునందన్ వెల్లడించారు. గ్యాస్ ఏజెన్సీ అనేది వ్యాపారం కాదని,సేవా భావం తో చేయాల్సిన భాధ్యత అని రఘునందన్ గుర్తు చేశారు. ఒక్కో గ్యాస్ బండ పై చమురు సంస్థలు డీలర్ కు డెలివరి చార్జీలు మరియు కనెక్షన్ కమీషన్ కూడా చెల్లిస్తున్నాయని రఘునందన్ వివరించారు. అందుచేత వినియోగదారుల నుంచి అదనంగా ఒక్క రూపాయి తీసుకున్నా కూడా సదరు డీలర్ పై చర్య తీసుకోవడానికి, ఏజన్సీ నిర్వహణ భాధ్యత ను సైతం రద్దు చేసి.. ఇతరులకు అప్పగించే అవకాశం ఉందని రఘునందన్ అన్నారు.ఎవరికి ఏ ఒక్క రూపాయి కూడా వూరికే రాదని,గ్యాస్ ఏజెన్సీ లు అక్రమంగా వసూలు చేస్తున్న అదనం పై ఇటీవల నల్లగొండ లో జరిగిన వినియోగదారుల సమావేశం లో కూడా చర్చ కు వచ్చిందని "మాచన" తెలిపారు. క్రిమినల్ కేసులు నమోదు కావాలన్న కాంక్ష గనక గ్యాస్ ఏజెన్సీ ల వారికి ఉంటే..తదనంతరం జరిగే పరిణామాలకు వారే భాధ్యులు అవుతారని రఘునందన్ మాట్లాడారు

# పొలంలో పల్టికొట్టి నెల దాటుతున్న పట్టించుకోని అధికారులు

*చందంపేట ప్రభాత వార్త మార్చి 22*



నల్లగొండ జిల్లా. చందం పేట మండలం వేసవికాలం వచ్చిన పలు గ్రామాలలో నీటి ట్యాంకర్లు పల్టీ కొట్టిన చదలు పట్టిపోయి పరిస్థితి నేల కొంది. సర్పంచుల పదవులు ముగిసిన తర్వాత గ్రామాలలో పనులు జరగడం లేదని గ్రామ పంచాయతీ కార్య దర్శులు మరియు స్పెషల్ అధికారులు నియమించినప్పటికీ ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసి కూడా ఎడాది కాలం గడిచిన సర్పంచ్ల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదని వివిధ గ్రామాల ప్రజలు సమస్యల నిలయంగా .మారాయని వివిధ గ్రామాల ప్రజలు పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ ఉన్నాయని పలు గ్రామాలలో విద్యుత్. నీటి సమస్య ముంచు కొస్తున్నాయి. పల్టీ కొట్టిన నెల దాటుతున్న పట్టించుకునే నాథుడు కరువయ్యారు. గ్రామపంచాయతీ తెల్దేవర పల్లి స్పెషల్ అధికారులు. కార్యదర్శి ట్యాంకర్ ను మరిచారని ప్రజలు ట్యాంకర్ లేకపోవడం బాధాకర మన్నారు. న్యూ తెలేదేవరపల్లి ఇంత పెద్ద గ్రామపంచాయతీలో పండగ హోలీ పండగ జరిగిన వాటర్ ట్యాంకర్ ఎక్కడ ఉందో ఎవరికి తెలియని పరిస్థితి ఇల ఉంది అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జంగంపల్లి రైతులు ఇచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ విచారణ

**కారోబార్ రికార్డ్ అసిస్టెంట్ అక్రమంగా పహాని టెంపర్ చేస్తున్నట్టు గుర్తించిన అధికారులు సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.**



*యాదగిరిగుట్ట మార్చి 22 ప్రభాతవార్త:* యాదగిరిగుట్ట మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు చేపట్టిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు .నాయబ్ తాహశీల్దార్ సిబ్బంది తో ధరణి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.రిజిస్టేషన్ కి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు.కోర్ట్ రిజిస్టర్ ని పరిశీలించారు.మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలి అన్నారు.కళ్యాణ లక్ష్మి శ్రీ షాదిముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలి అన్నారు.కుల ధ్రువీకరణ ఇతర సేవలను వెంటనే పరిష్కరించాలి అన్నారు.మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్ లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రజావాణిలో జంగంపల్లి రైతులు తమ పేర్లపై ఉన్న భూములను అక్రమంగా వేరే వ్యక్తుల పేర్లపై మార్చుతున్నారని తప్పుడు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు పై వెంటనే స్పందిస్తూ.ఈ ఫిర్యాదులపై ఆర్డీవోకు సమగ్ర విచారణ చేయాలని ఆదేశించగా.విచారణ చేపట్టిన ఆర్డీవో ప్రాథమికంగా సేకరించిన విచారణ ఆధారంగా రైతులు ఫిర్యాదు చేసిన భూములు కబ్జాలో ఉండడంతో పాటు ధరణిలో కూడా ఉన్నారు కేవలం పహానిలలో పేర్లు మార్చినట్టుగా గుర్తించారు. రైతులు భయపడాల్సిన అవసరం లేదని కేవలం పహానీలలో మాత్రమే పేర్లు మార్పులు జరిగాయని తెలిపారు.రికార్డ్ అసిస్టెంట్ ఇంత పకడ్బందీగా పహానిలో పేర్ల మార్పులు ఎలా చేస్తున్నారు అనే కోణంలో సమగ్ర విచారణ చేసి ఎట్టి పరిస్థితిలో ఇలాంటి వ్యక్తులను వదిలేయడం లేదని రైతుల యొక్క హక్కులను కాపాడుతూ ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం : బీఆర్ఎస్



*ఆలేరు మార్చి 22 ప్రభాతవార్త* శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడితే ఆలేరు పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ యూత్ నాయకులు మండిపడ్డారు శనివారం పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ యూత్ నాయకులను నిద్ర లేవకముందే వారి ఇళ్లలోకి వెళ్లి ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో సమాజంలోని ప్రతి వ్యక్తికి నిరసన తెలిపే హక్కును కల్పిస్తే.. ఆ స్వేచ్ఛా హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని విమర్శించారు.అరెస్ట్ అయినవారిలో మాజి వార్డు సభ్యులు జింకల రామకృష్ణ యాదవ్, మండల యూత్ అధ్యక్షులు ఐలి కృష్ణ,అరె పాండు, కోనాపురం నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్లు కటకం బాలరాజు,బాసాని ప్రశాంత్, ఎండీ జమాల్,టీంకు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో మత్స్యకారులకు మొండి చేయి చూపిన రేవంత్ రెడ్డి

*రాజపేట, మార్చి 22 ప్రభాతవార్త* అసెంబ్లీలో ఎన్నికల్లో భాగంగా రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ తెలుగు ముదిరాజ్ మత్స్యకారు సంక్షేమ కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తానని హామీ ఇచ్చి తెలుగు ముదిరాజ్ మత్స్యకారులకు బడ్జెట్ కేటాయించకుండా మొండి చెయ్యి చూపించారని రాజపేట మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులి చంద్రమోళి విమర్శించారు. శనివారం ఆయనను పోలీసులు ముందస్తు అరెస్టు చేయగా మాట్లాడారు. రాష్ట్రంలో 60 లక్షల మంది తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల అంశాలపై నీళ్లు చల్లిందన్నారు. హామీలను మరచిపోయి అసెంబ్లీ సమావేశాలలో. బీసీ డి నుండి. బీసీ ఏ కు మార్చాలని కనీసం చర్చ కూడా రావడం లేదన్నారు 20242025 సంవత్సరం ఉచిత చేప పిల్లలు పంపిణీ కార్యక్రమంలో 90 కోట్ల చేప పిల్లలు ఇస్తామని 50!! 40 కోట్లు నాణ్యమైన చేప పిల్లలు ఇస్తామని 19 కోట్ల చేప పిల్లలు మాత్రమే ఇవ్వడం జరిగిందని, కొన్ని జిల్లాల్లో అవి కూడా ఇవ్వలేదని తెలుగు ముదిరాజ్ మత్స్యకారులను మోసం చేసిందని, మత్స్యకారుల సంఘం కోసం కొత్త స్కీములు తీసుకురావాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. మత్స్యశాఖ కార్మికులను మర్చిపోయిన ప్రభుత్వానికి కనువిప్పు చూపే సమయం దగ్గరలోనే మంత్రి పదవి ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదని, ఎమ్మెల్సీ పదవులో మొండి చేయి రాష్ట్ర నామినేటెడ్ చైర్మన్ పదవులల్లో కూడా ముదిరాజులకు అవకాశం కల్పించడం లేదన్నారు. ముదిరాజు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఇప్పటివరకు నిధులు కేటాయించలేదని, ముదిరాజ్ ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ సీట్లు సంపాదించుకుంది గాని ముదిరాజులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సిద్ధంగా ఉండగా ..రాజపేట మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులి చంద్రమోళి ని ఉదయం తన నివాసం దగ్గర ముందస్తు అరెస్టు చేసి ..రాజపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ముదిరాజ్ సామాజిక వర్గ0 ప్రభుత్వాలు హక్కులను కూడా తెలియజేయకుండా గొంతు నొక్కుతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్ కొరకు పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పులి చంద్రమోళి అన్నారు

## ఉచిత ట్యూషన్ కు విశేష స్పందన



*ఆలేరు మార్చి 22 ప్రభాతవార్త* ఆలేరులో సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన ఉచిత ట్యూషన్ కు విశేష స్పందన వచ్చిందని సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ బొట్ల సంపత్ అన్నారు. సంఘమిత్ర ఆధ్వర్యంలో ఉచిత ట్యూషన్ నిర్వహించి సంవత్సరం పూరతైనా సందర్భంగా ఆలేరులో శనివారం విద్యార్థులు తల్లితండ్రులతో నిర్వహించానా సమావేశంలో ఫౌండర్ చైర్మన్ బొట్ల సంపత మాట్లాడారు. విద్యార్థులకు కావలసిన బుక్స్, ఇవ్వడం జరిగింది, ట్యూషన్ విద్యార్థులు పాఠశాలలో, క్లాస్ ఫస్ట్ ఉండాలని కోరారు. ప్రతి ట్యూషన్ లో 30 మెంబర్స్ ఉండడం సంతోషకరమని అన్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత ట్యూషన్ చెప్పించడం వలన, స్కూల్ నుండి ఇంటికి రాగానే, పాఠశాలలో చెప్పిన ఓం వర్క్ తోపాటు రాయడం చదవడం, చురుగ్గా ఉండడం బాగుందని అన్నారు. సంఘమిత్ర సంస్థ చైర్మన్ సంపత్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం సంఘమిత్ర సేవ సమితి కన్వీనర్ కంతుల శంకర్, కుళ్ళ సిద్దులు, బోడ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ చిన జీయర్ స్వామి సారధ్యంలో
# అంగరంగ వైభవంగా శ్రీవెంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవం

**- పది వేల మంది భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం**

*మేళ్లచెరువు మార్చి 22 ప్రభాతవార్త* స్థానిక మై హోం ఇండస్ట్రియస్ మహా సిమెంట్ శ్రీనగర్ కాలనీలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో



శనివారం 27వ కళ్యాణ బ్రహో త్సవముల శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమనా నారాయణ రామానుజ చిన జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిళ



రామానుజ జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాధ జీయర్‌స్వామి ముగ్గురు పీఠాధిపతుల ప్రత్యక్ష పర్యవేక్షణలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.



సుమారు పది వేల మంది భక్తులతో ఆలయ ప్రాంగణం అంతా కళకళలాడుతూ గోవిందనామ స్మరణతో మార్మోగింది. శ్రీవిశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, కంకణధారణ, అగ్నిప్రతిష్ట, అఖండ దీపారాధన, వజ్ర వైఢూర్య



ములతో, అనేకరకాల పూలమాలలతో స్వామి వారి అమ్మవార్ల అలంకరణ,పట్టువస్త్రముల సమర్పణ, జీలకర బెల్లం,మాంగల్యధారణ, తలం బ్రాల కార్యక్రమాలు వేదపండితుల మంత్రోచ్ఛ రణములతో,మేళతాళములు,మంగళ వాయిద్య ములతో వేలాది మంది భక్తుల గోవిందనామ స్మరణ నడుమ శ్రీవెంకటేశ్వరుని కళ్యాణం అంగ రంగ వైభవంగా జరిగింది. అన్నప్రసాద వితరణ కార్యక్రమం భారీ స్థాయిలో సాగింది. గరుడ వాహనసేవ, భజన కోలాటములు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులందరినీ ఆకట్టుకునా న్నయి. ఈ కార్యక్రమాల్లో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి,వినోద్‌రావు భార్గవి, రంజిత్‌రావు రాజిత,రాము రామేఘన, శ్యామురావు ఐశ్వర్య,మునగాల రామమోహన్ రావు అరుణ,ఎరబెల్లి మురళీధరరావు పటేల్,కాచవరపు బాబూరావు నిర్మల,జూపల్లి



జగపతిరావు,నందనముడి శ్రీనివాసరావు అనురాధ,సాంబశివరావు,చంద్రశేఖర్‌పాండే,గుండ ా లక్ష్మినారాయణ,జగదీశ్,నల్లాన్ చక్రవర్తుల వెంకటవ్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు,ముడుంబై వెంకట కృష్ణమాచార్యులు, రంగనాధాచార్యులు, నర్సింహరంగాచార్యులు,రంగరాజభట్టర్‌స్వామి,క ల్యకుంట్ల వరప్రసాదాచార్యులు, ముడుంబై మ ధుసూదనాచార్యులు, పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు, శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామివారి శిష్యబృందం, భారీ సంఖ్యలో అశేష భక్తజనం పాల్గొన్నారు.

## సైదాపూర్ గ్రామపంచాయతీని సందర్శించిన సీఈఓ



*.యాదగిరిగుట్ట మార్చి 22 ప్రభాతవార్త:* యాదగిరిగుట్ట మండలం సేదపురం గ్రామపంచాయతీని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యని ర్వహణధికారి యన్. శోభారాణి సందర్శించారు .ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులతో మాట్లాడి. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాన్ని పరిశీలించారు. నీటి సమస్యలను సమీక్షి ంచారు. నీటి ట్యాంక్, దిది రోడ్లు, అంగన్వాడీ కేంద్ర నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ కే. నవీన్ కుమార్, సూపరింటెండెంట్ ఆర్. వెంకటరమణ, కార్యాలయ సిబ్బంది

# శాంతి భద్రతల పరిరక్షణలో విపి ఓ ల పాత్ర కీలకం

త్రిపురారం.ప్రభాతవార్త:

గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణలో గ్రామ పోలీసు అధికారుల పాత్ర కీలకమని ఎస్ ఐ వై.ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్ అధికారి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన గ్రామపోలీసు అధికారుల వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తుందన్నారు. వారు ఆయా గ్రామాల భౌగోళిక, నైసర్గిక , ఆర్థిక,రాజకీయ, సామాజిక కోణాలతో పాటు గ్రామాలలో నెలకొన్న పలు అంశాలపై అధ్యయనం చేసి పోలీసు వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కలిగేలా ప్రజలకు చేరువయ్యేలా చూసే బాధ్యత నిర్వహిస్తారన్నారు. ప్రజా భాగస్వామ్యంతో నేర నియంత్రణలో అవసరమున్న చోట దాతల సహకారంతో నిఘా నేత్రాల ఏర్పాటుతోపాటు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. తాను త్రిపురారం వీపీఓ గా వ్యవహరిస్తూ డి తేజస్విని శిది బెజ్జికల్, బి శ్రావణి శిది మర్రిగూడెం, ఈపూరి వీరయ్య బీది చెన్నాయి పాలెం, అల్వాల్ పాడ్, సిహెచ్ మణిరత్నం శిది సత్యం పహాడ్ తండా, వస్రా ం తండా, వి. శ్రీనివాస్ రెడ్డి బీది మాటూర్, , బొంగరాల వెంకటేశ్వర్లు బీది బడాయి గడ్డ, డొంక తండా, రూప్లా తండా, ఎం. నవీన్ రెడ్డి శిది అప్పలమ్మ గూడెం, లోక్యా తండా, ఎం. సతీష్ కుమార్ శిది బొర్రాయిపాలెం, రాజేంద్రనగర్, సిహెచ్ చంద్రశేఖర్ శిది రాగడప, కుంకుడు చెట్టు తండా, బి రాంబాబు శిది లచ్యా తండా, కాపు వారి గూడెం , జి. మట్టయ్య బీది అంజనపల్లి నీలాయి గూడెం, డి. నాగేశ్వరరావుశిది సత్యనారాయణపురం, ఆర్. శ్రీనివాస్ శిది బాబు సాయి పేట, కంప సాగర్, ఎస్. శ్రీనివాస్ శిది దుగ్గేపల్లి, బృందావనపురం, కే. రాముశిది కామారెడ్డి గూడెం, కొణ తాలపల్లి, కే.రవి శిది కంపాలపల్లి,అన్నారం గ్రామాల పోలీస్ అధికారులు వ్యవహరించ నున్నట్లు తెలిపారు.

# ఉపాధి పనులను పారదర్శకంగా చేపట్టాలి

త్రిపురారం. ప్రభాతవార్త.

గ్రామీణ ప్రాంతాలలో కూలీల వలసల నివారణతోపాటు వనరుల సృష్టి, శాశ్వత నిర్మాణాల పనుల కొరకు చేపడుతున్న ఉపాధి హామీ పనులను జవాబు దారితనముతో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు పథ క సంచాలకులు నవీన్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన 14వ విడత సామాజిక ప్రజా వేదికలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామపంచాయతీలలో 142023 నుండి3132024 వరకు సుమారు రూ 4.30 కోట్ల వ్యయంతో చేపట్టిన 434 పనులకు గాను ఈ నెల 10 నుండి 21 వరకు గ్రామస్థాయిలో సామాజిక తనిఖీ బృందాలు నిర్వహించిన పనుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ఉపాధి హామీ పథకం లో అడిగిన ప్రతికూలికి పని కల్పించడంతోపాటు, ప్రభుత్వ మార్గ దర్శకాలమేరకు క్షేత్రస్థాయి సిబ్బంది పనులను పర్యవేక్షి ంచి ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా కూలీలకు గ్ట వేతనంచెల్లించే విధంగా పని చేయాలన్నారు. ప్రజా భాగస్వామ్యంతో గ్రామసభల ద్వారా గుర్తించిన పనులను అన్ని అనుమతులు అనంతరమే చేపట్టి మస్టర్ ద్వారా కూలీల హాజరు వేయాలన్నారు. సామాజికతనిఖీ బృందాలు గ్రామస్థాయిలో గుర్తించిన చిన్న చిన్న పొరపాటులకు ఆస్కారం లేకుండా హామీ అధికారులు,



సిబ్బంది క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షి ంచి, పనులపై కూలీలకు అవగాహన కల్పిస్తూ పరిశీలించి నిర్దేశిత కొలతల ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు . ఆయా గ్రామాల నివేదికలను పిఆర్పిల ఆధ్వర్యంలోని సామాజిక తనిఖీ బృందాలు ప్రజా వేదికలో చదివి వినిపించాయి.రూ 85,477 లను రికవరీ, రూ 17,000/ పెనాల్టీగా తేల్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాలరావు, క్వాలిటీ కంట్రోల్ అధికారి ఫసియుద్దీన్, ఎంపీడీవో కు న్ రెడ్డి విజయ కుమారి, పంచాయతీరాజ్ ఏఈ గార్లపాటి వెంకట్ రెడ్డి ఎస్ టి ఏం నరేందర్, ఎస్ ఆర్ పి వెంకన్న, ఏ పీ ఓ లు శ్యామల, ఎల్ సూర నాయ క్, ఈసీ శంకర్, పంచాయతీ కార్యదర్శులు, డిఆర్పీలు, వి ఎస్ ఏ లు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు న్నారు.

# ఎమ్మెల్సీ కి ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

.మాడుగులపల్లి, మార్చి 22ప్రభాత వార్త

ఎమ్మెల్సీ గా ఎన్నికైనాక తొలి సారి మండలానికి వచ్చిన కేతావత్ శంకర్ నాయక్ కు, పుష్ప గుచ్చాలు, శాలువాలతో, సన్మానించి టపాసులు పెల్చుతూ, మాడుగుల పల్లి టోల్ ప్లాజా నుండి పోలీస్ స్టేషన్ వరకు మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నా ఎన్నికకు, కృషి చేసిన పార్టీ పెద్దలందరికి,నాపై ప్రేమాభిమానాలు చూపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు అన్ని సామాజిక వర్గాల నాయకులకు, చిన్నలకు, పెద్దలకు, అక్కలకు చెల్లెళ్లకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల



నాయకులు, పుల్లెం ల సైదులు, పుల్లెం ల నర్సి ంహా, చింత కాయల సతీష్, శ్రీనివాస్ రెడ్డి, మంగా యాదయ్య, యాదగిరి నాయక్, రామ చంద్ర రెడ్డి, వద్దే సైదిరెడ్డి, లింగా రెడ్డి, సత్య నారాయణ, శ్రీధర్ రెడ్డి, యాదయ్య మొదలగువారు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు ఘన స్వాగతం

వేములపల్లి,మార్చి 22ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ మొదటిసారిగా మిర్యాలగూడ నియోజకవర్గానికి విచ్చేయుచున్న సందర్భంగా శనివారం వేములపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం పాటు పడుతుందన్నారు. తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జానారెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్సీ పదవి దక్కినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి, స్కైలాబ్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలు గంజాయి డ్రగ్స్ బెట్టింగ్ యువతకు అవగాహన

తిరుమలగిరి మార్చి 22 ప్రభాతవార్త

సైబల్ నేరాలు గంజాయి డ్రగ్ బెట్టింగ్ లపై యువత అప్రమత్తంగా ఉండాలి సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా ఉద్యోగుల సంఘం టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మద్యపానం దుమపానం మదకద్రవ్యాలు వాడకం ఆరోగ్యానికి హానికరం అంటూ యువతకు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు బెట్టింగ్ యాపులకు గురి కావద్దని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం యువతకు అందిస్తుందని ఆయన తెలిపారు ఇలాంటి కార్యక్రమంలో యువత ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. కోక్య నాయక్ తండ గ్రామంలో ఏర్పాటు చేసిన కళాకారుల చేత యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రజిత. ఆశా కార్యకర్తలు. సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# నేటి రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలి

### -జిల్లా కార్యనిర్వాహకాధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, మార్చి 22 ప్రభాతవార్త

రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ అధ్వర్యంలో ఈనెల 23న దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లిలోనిర్వహించనున్న రాష్ట్ర రైతు సంఘం 15మహాసభలను విజయవ ంతం చేయాలని సంఘం జిల్లా కార్య నిర్వాహకాధ్యక్షులుబంటు వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం స్థానికంగా అయన మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరి ష్కారం అలుపెరగనిపోరాటం చేస్తున్న అల్ ఇండియా కిసాన్ సంఘ్(ఏఐకేఎస్) స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయడంలోకేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో చర్చించిరైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పశ్య పద్మ, ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సి ంహ్మారెడ్డి, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షలు ఉజ్జిని యాదగిరిరావుల అధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు.



# అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### -ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం

మిర్యాలగూడ మార్చి 22 ప్రభాతవార్త



సమస్యల పరిష్కారం కోసం కార్మికులు అందోళన చేసేందుకు వెళ్తున్న నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం సరైంది కాదని హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రాంమూర్తి, సిఐటియు జిల్లా సహాయకార్యదర్శిడాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డిలు అన్నారు. శనివారం ముందస్తు అరెస్ట్‌ను నిరసిస్తూ పట్టణంలోని సాగర్‌రోడ్డులో ప్రభుత్వ దిష్టిబొమ్మనుదగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని అసంఘటితరంగ కార్మికులు అందోళణకు సిద్దం కాగాప్రభుత్వం పోలీసులతో నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం శోచనీయమన్నారు. అక్రమ అరెస్ట్‌లతో ఉద్యమాన్ని అణిచివేసేందుకుప్రభుత్వం చూస్తుందని అరోపించారు. వెంటనే అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామచంద్ర, దానం గాలయ్య, వల్లపు రావు తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ ప్రియులు అప్రమత్తంగా ఉండాలి

మాడుగులపల్లి, మార్చి 22ప్రభాతవార్త

జిల్లాలోని చిట్యాల మండలం గుండ్రాం పల్లి వద్ద ఉన్న కోళ్ల ఫారం లో కోళ్లకు బర్డ్ ఫ్లూ వచ్చినట్లు నిర్ధారణ అయిన కారణంగా, దాదాపు కొన్ని వేల సంఖ్యలో కోళ్లు చనిపోగా, మండలంలోని చికెన్ ప్రియులుకోళ్ల ఫామ్ యజమానులు తగు జాగ్రత్త లు పాటించాలని కోళ్లలో, పక్షులలో గాని, పశువులలో గాని ఫ్లూ లక్షణాలు కనిపించిన, తమ దృష్టికి తేవాలని, చికెన్ తినాలనుకునే వారు మాంసాన్ని హై టెంపరేచర్ వద్ద ఊడికించిన మాంసాన్ని మాత్రమే తినాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ మండల ప్రజలకు, ఫామ్ యజమానులకు తెలిపారు.

# నాగవల్లీదళాలతో ఆంజనేయుని కి సహస్రనామార్చన



*హుజూర్‌నగర్ రూరల్,మార్చి22,ప్రభాతవార్త:*
హుజూర్‌నగర్ మండలం గోపాలపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆంజనేయని కి నాగవల్లీదళాలతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.శనివారం వేకువజామున ప్రాతఃకాల పూజ,అర్చనల అనంతరం అర్చకులు స్వామివారిని ఆరాధిస్తూ నిత్యపూజలు ఘనంగా జరిపారు.స్వామివారిని సింధూరంతో అలంకరించి మాన్యుసూక్త అభిషేకం, నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన,అనంతరం స్వామివారికి ప్రీతికరమైన ఇష్టమైన వడపప్పు,బెల్లం,నారికేలం,పులిహోర దద్దోజనం లను నైవేద్యంగా సమర్పించారు.భక్తులకు గోత్రనామాలతో అర్చనలు విశేషంగా జరిపించారు. ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఈవో టీవి చలపతి,అళహరి నర్సింహాచార్యులు,మూడుంబై అన్వేష కుమారాచార్యులు,భక్తులు,గ్రామప్రజలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భాలయ దర్వాజకి ఇత్తడి తొడుగు చేయించిన భక్తులు



*హుజూర్‌నగర్ రూరల్,మార్చి22,ప్రభాతవార్త:*
హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ని గర్భాలయదర్వాజ,తలుపులకు గ్రామానికి చెందిన దేశ్‌ముఖ్ నారాయణరావు దివ్యజ్యోతి దంపతులు రూ 85వేల విలువైన ఇత్తడితొడుగు ను అందజేశారు.శనివారం వారు అందించిన ఇత్తడితొడుగు కి ప్రత్యేక పూజల అనంతరం దర్వాజ తలపులకు తొడుగులను అమర్చారు.గ్రామనికే చెందిన తమపూర్వీకులు మంత్రిప్రగడ నరసింహారావు తాయమ్మ, దేశ్‌ముఖ్ లక్ష్మీనరసింహారావు నాగలక్ష్మిల జ్ఞాపకార్థం ఈ తొడుగును అందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ఆలయచైర్మన్ యరగాని గురవయ్య ధర్మకర్తలు,ఈవోఎంపి లక్ష్మణరావు,అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు,ఆలయసిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం



*హుజూర్‌నగర్ రూరల్,మార్చి22,ప్రభాతవార్త:*
హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామంలో శనివారం మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఎంఆర్‌పిఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పేరుపంగు అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో డప్పులతో ఊరేగింపుచేశారు.ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణతో పాటు మాదిగలకు హక్కుల కోసం,పలుసమస్యల పై 30ఏళ్లుగా కృషి చేస్తున్నారని చెప్పారు.ఆయనకు పద్మశ్రీ అవార్డు ఇచ్చినందుకుకృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఏంఆర్‌పిఎస్ మండల అధికారప్రతినిధి విజయ్‌కుమార్,పురుషోత్తం ఏంఆర్‌పిఎస ్ గ్రామశాఖ కార్యవర్గసభ్యులు, గ్రామపెద్దలు యువకులు పాల్గొన్నారు.

# బిఆర్ ఎస్ వి నాయకుల ముందస్తు అరెస్ట్

*నేరేడుచర్ల, మార్చి 22 ప్రభాతవార్త*



అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్లకుండా నేరేడుచర్లలో శనివారం బి . ఆ ర్ . ఎ స్ . వి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు, ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రజాపాలన అంటే అక్రమ అరెస్ట్ లాఅని ప్రశ్నించారు, ఇందిరమ్మ పాలన, ప్రజా పాలన అని గొప్పలు చెప్పే సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలనను చూపిస్తున్నాడని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండ నిత్యం అరెస్టులతో పాలన సాగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ మార్కెట్ డైరెక్టర్ రమావత్ అశోక్, నాయకులు నందిపాటి మహేష్ లు ఉన్నారు.

# గరిడేపల్లి జనసేన ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



*గరిడేపల్లి, మార్చి 22, ప్రభాతవార్త :*
మండల కేంద్రమైన గరిడేపల్లి లో శనివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును నిర్వహించారు. హుజూర్నగర్ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గరిడేపల్లిలోని పెద్ద మసీదులో రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లింలు ఐక్యతతో సోదర భావంతో కలిసిమెలిసి ముందుకు సాగాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా హిందూ ముస్లింల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు గరిడేపల్లి జనసైనికులు సోమోజు నరసింహ చారి, జంపాల సతీష్, కీసరి నరేష్, చిలుకూరు సైదులు, నాగరాజు, పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి లోకి భారీ చేరికలు



*గరిడేపల్లి, మార్చి 22, ప్రభాతవార్త :*
మండలంలోని రాయని గూడెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 60 కుటుంబాలు బిజెపిలో కి చేరాయి. బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న కృషిని మెచ్చి బిజెపి సిద్ధాంతాలు నచ్చి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బిజెపిలోకి వచ్చి చేరుతున్నారని ఆమె తెలిపారు. ఈ ప్రాంతంలో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆమె తెలిపారు. రాయినిగూడెం గ్రామానికి చెందిన కాంపాటి రాజు, కాంపాటి లీల, కడప చంద్రకళ, సైదులు, రాములు, రామచంద్రయ్య, సుశీల, బాలు, అరుణ్ కుమార్, సంపత్, సంతోష్, మహేష్, సునీత తో పాటు 60 కుటుంబాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలోకి చేరినట్లు ఆమె ప్రకటించారు. కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, నాయకులు పోకల వెంకటేశ్వర్లు, జనగల శ్రీనివాస్, చిత్తలూరి సోమయ్య, సుందరి రమేష్, సాగర్ రెడ్డి, మన్నెం మట్టారెడ్డి, మలిగంటి శ్రీను, రాధాకృష్ణ, గంగాధర్, బుడిగ వెంకన్న, జనార్దన్ రెడ్డి, తాళ్ల నరేష్, నర్సింగ్ వినయ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హుజూర్ నగర్ వార్త

# ప్ర పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవం



*నేరేడుచర్ల మార్చి 22 ప్రభాతవార్త*
నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి లో ని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు జిల్లా విద్యాశాఖ అధికారి గా కె.శివ ప్రసాద్, మండల విద్యాధికారిగా డి.సాయితేజ, ప్రధానోపాధ్యాయురాలిగా ఏస్ హారిక, ల తో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అలరించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు రమావతు దీప్లా నాయక్ , ఉపాద్యాయులు మూల గుండ్ల వెంకటరెడ్డి విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు కార్యక్రమంలో డి. శ్రీను, రాములమ్మ తదితరులు ఫాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికుల అరెస్టులకు నిరసనగా రాస్తారోకో



*నేరేడుచర్ల, మార్చి 22 ప్రభాతవార్త*
హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాకు బయలుదేరిన అసంఘటిత కార్మికులను రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ శనివారం నేరేడుచర్ల లోని ప్రధాన కూడలీ వద్ద సీఐటీయు ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ నీలా రాంమ్మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అసంఘటిత కార్మికుల సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లేందుకు చేపట్టిన చలో హైదారబాద్ నిర్వీర్యం చేయడం కోసం ముందస్తుగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. కార్మిక సంక్షేమ బోర్డులోని నిధులను కార్మికులకే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గుంజ రవీందర్, సైదా, సత్యం, రామారావు, నరేశ్, కొండలు, శ్రీను, నరసింహా తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిందే

*నేరేడుచర్ల మార్చ్ 22 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నేరేడుచర్ల బీజేపీ పట్టణ అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి శనివారం డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తవుతున్నా ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం తో గ్రామాల లో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని అన్నారు,. రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇస్తామని,ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని,మహిళలకు 2500 ఇస్తామని,తులం బంగారం ఇస్తామని అమలు చేయలేదన్నారు,.రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# ప్రతిరోజూ సిపిఎం పార్టీ నాయకులను అరెస్టు చేయడం కారణమేమిటి

తిరుమలగిరి మార్చి 22 ప్రభాతవార్త.

ఏ కారణం లేకుండా సిపిఎం పార్టీ నాయకులను ప్రతి రోజు అరెస్టు చేయడం కారణం ఏంటి దానిపైన పోలీసుల సమాధానం చెప్పాలని సిపిఎం మండల నాయకులు కడెం లింగయ్య అన్నారు. శనివారం తిరుమలగిరి పోలీసులు సిపిఎం నాయకులను రెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయాన్నే నాయకుల ఇండ్లకు వచ్చి పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సిఐ మిమ్మల్ని రమ్మంటున్నారని రోజు పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లే నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సిపిఎం పార్టీ నాయకులు ఏలాంటి కార్యక్రమాలు, ఆందోళన కార్యక్రమాలు చేయకుండా ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసం గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవటం కోసమే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. పోలీసులు ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్నటువంటి సిపిఎం నాయకులను ఎందుకు అరెస్టు చేస్తున్నారో, అరెస్టు చేయడంలో అంతరాయం ఏమిటో చెప్పాలన్నారు. సిపిఎం పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీస్ లు ప్రభుత్వం మెప్పు పొందడం కోసమే రోజు ఉదయాన్నే సిపిఎం నాయకులు పోలీస్ స్టేషన్ కు తీసుకుపోయి ఫోటోలు దింపియడం మా పేర్లు రాసుకొని సంతకాలు చేయించుకోవడం సరైనది



కాదన్నారు. ప్రజలను మోసం చేసే వాళ్ళు ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసేవారు బయట తిరుగుతుంటే ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్నటువంటి నాయకులను అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. సిపిఎం నాయకులు ఎలాంటి సంబంధం లేకుండా ప్రతిరోజు అరెస్టు చేసి భయవంతులు గురి చేస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేయక తప్పదన్నారు. సిపిఎం నాయకులు కడెం లింగయ్య, కడారి లింగయ్య, సిఐటియు మండల అధ్యక్షులు పానుగంటి శీను, నాయకులు దాసరి ప్రకాశం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పడమటిరెడ్డి నగేష్, నిర్మాల యాకయ్య లు ఉన్నారు.

# పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట

)ప్రధాన్ మంత్రి కిసాన్ ఉర్జా సురక్షా ఉత్తాన్ మహాభియాన్ (శిలీరిగీలీగిలీ) యోజన పథకం ద్వారా తెలంగాణలోప్రభుత్వం రైతులకు స్వచ్ఛమైన విద్యుత్‌ను అందజేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు.శనివారం టి జి ఎస్ పి డి ఎస్ యల్ సర్కిల్ కార్యాలయం, సూర్యాపేట నందు జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పి యమ్ కూసుమ్ పథకం పై అవగాహన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పి యమ్ కూసుమ్ పథకం ద్వారా సౌరశక్తి ఆధారిత సాగు పంపులు, గ్రిడ్‌కనెక్టెడ్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సహాయం చేస్తుందని తెలిపారు.పి యమ్ కూసుమ్ ఎ కాంపొనెంట్ ద్వారా 500 కిలోవాట్ల నుంచి 2 మెగావాట్ల సామర్థంతో గ్రిడ్ కనెక్టెడ్ సోలార్ విద్యుత్ ప్లాంట్లు వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.దీని కొరకు 3 కోట్ల రూపాయలు వరకు ఖర్చు



అవుతుందని దీనిలో 70 శాతం వరకు బ్యాంక్ లోన్ ఇప్పిస్తామని, 30 శాతం సొంతంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.రైతులు, రైతు సంఘాలు, సహకార సంఘాలు, పంచాయతీలు, ఎఫ్ ఈవో లు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.ఇప్పటివరకు జిల్లాలో 286 రిజిస్ట్రేషన్స్ వచ్చాయని సోలార్ పవర్ జనరేటర్స్ నుండి యూనిట్ కి 3.11 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని ఒక్కసారి అగ్రిమెంట్ చేసుకుంటే 25 సంవత్సరాలు చెల్లుతుందని వివరించారు.ఈ సమావేశంలో ఎస్ ఈ ఫ్రాంక్లిన్, డి ఈ టెక్నీకల్ దాలి నాయుడు, డి ఈ ఆపరేషన్ శ్రీనివాస్, యల్ డి యమ్ బాపూజీ, టి జి ఆర్ ఈ డి సి ఓ నుండి విక్రమ్, అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు దోహదపడతాయి

తుంగతుర్తి మార్చి 22 ప్రభాతవార్త

హిందూ ముస్లింల మతసామరస్యతకు ప్రతీకగా ఇఫ్తార్ విందులు దోహదపడతాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొందరి గోవర్ధన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు లు అన్నారు శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గ్రామానికి చెందిన కుంచాల శ్రీనివాస్ రెడ్డి ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసంముస్లింలకు ఎంతో పవిత్రమైనదని, ఎంతో నిష్టతో నెలంతా దీక్షలు చేస్తారని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య సోదరభావం, ఆత్మీయ సహృద్భావాలను పరిమళింపజేస్తాయని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో విశ్వశాంతికి ఆ అల్లాహ్ ను ప్రార్థించడం జరుగుతుందని, పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ కులాలకు మతాలకు రంజాన్ ప్రతీక అని అన్నారు. పవిత్ర దైవారాధనకు, ధార్మిక చింతనకు, దైవభక్తికి క్రమశిక్షణకు, దాతృత్వానికి



రంజాన్ మాసం ఆలవాలం అన్నారు. మనిషి సక్రమమైన మార్గంలో నడవడానికి.. రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ దైవం అనుసరించిన మార్గంలో నడవాలన్నారు. ఈ సందర్భంగా దుబాయ్ పారిశ్రామికవేత్త అయిన అబ్దుల్ బారి వారి తల్లిదండ్రులైన అబ్దుల్ నబీ రజియా బేగం జ్ఞాపకార్థం ముస్లింలకు రంజాన్ ప్యాకేజీ ప్యాకెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సిద్ధిక్ భాష. గ్రామ మాజీ సర్పంచ్ మిట్ట గడుపుల అనూక్. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి. అజం. జానీ. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం పార్టీకి పూర్వ వైభవం తేవడానికి కృషి చేయాలి

మద్దిరాల/ మార్చి 22: ప్రభాతవార్త:

దేశంలో,రాష్ట్రంలో అధికారం చెలాయించిన అనేక పార్టీల విధానాలను చూసి విసుగుపోయి ప్రజల కోసం పనిచేసే ఏకైక జెండా ఎర్రజెండా మాత్రమే అని నమ్మి సిపిఎం పార్టీ ప్రజా సంఘాల్లో చేరడం హర్షించదగ్గ విషయమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శనివారం నాడు మండలంలోని గోరంట్ల గ్రామంలో రిటైర్డ్ ఎంఈఓ బంధు కృష్ణయ్య మరో 10 కుటుంబాలు సిపిఎం పార్టీలో చేరారు. వారిని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించడం జరిగింది.. దోపిడి వ్యవస్థను కూలదొయడం కోసం పేద మధ్యతరగతి వర్గాల ప్రజల ప్రయోజనాలు కాపాడటం కోసం పోరాటాలు నిర్వహించడంలో ఎర్రజెండా అగ్రభాగంలో ఉందని అన్నారు. ఎర్రజెండా ఔన్నత్యం, పోరాటాలు,త్యాగాలు తెలియని అనేకమంది ఇంకా సిపిఎం పార్టీ ఎక్కడుందని మాట్లాడుతున్నారని అలాంటి వారి నోటి మాటలు కట్టి పెట్టడం కోసం పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గం లో భూస్వాములకు దొరలకు పెత్తందారులకు దడ పుట్టించే విధంగా పోరాటాలు నిర్వహించి పేదలకు వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడం పేదలకు భూములు పంచిన చరిత్ర సిపిఎం పార్టీకే ఉందన్నారు. త్యాగాల చరిత్ర గలిగిన సిపిఎం పార్టీ అమరులైన భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం మల్లు వెంకట నరసింహారెడ్డి తొట్ల మలుసూరు దీకొండ వెంకన్న బద్దం సోమిరెడ్డి లాంటి అమరుల ఆశయ బాటలో పయనిస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మేధావులు అభ్యుదయవాదులు విద్యావేత్తలు జరుగుతున్న రాజకీయ పరిణామాలను గమనించి మోసపూరిత వాగ్దానాలు ప్రకటనలు చేస్తున్న పార్టీలను విస్మరించి పేదల కోసం పనిచేస్తున్న సిపిఎం పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు.నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం, కార్మిక కర్షక విద్యార్థి యువజన మహిళ సమస్యల పైన పోరాటాలు నిర్వహిస్తున్న ఎర్రజెండాను ఆదరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి బుర్ర శ్రీనివాస్ సిపిఎం మండల కమిటీ సభ్యులు దికొండ రంగయ్య బద్దం మల్లారెడ్డి గ్రామ శాఖ కార్యదర్శి కన్నె వీరన్న శాఖ నాయకులు దూదిగామ మల్సూర్ గంధసిరి ఎల్లయ్య తాళ్లపల్లి చంద్రయ్య మెరుగు దేవయ్య రాసమల్ల ఆశాలు రాసమల్ల శ్రీను దికొండ వెంకన్న దీకొండ సోమయ్య గంధసిరి వెంకన్న, టిక్య తదితరులు పాల్గొన్నారు






# నిషేధిత గుట్కా అమ్మ వద్దు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



బహిరంగంగా మద్యం తాగడం, ధూమపానం (సిగరెట్) చేయడం, ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్మడం, లాంటివి చట్టరీత్య నేరం అని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో తెలిపినారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా వ్యాప్తంగా నిఘా ఉంచాం అని, అక్రమ సిట్టింగ్ లు, బహిరంగంగా మద్యం తాగడం, సిగరెట్ తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని ఎస్పీ హెచ్చరించారు. ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్మకాలు చేయవద్దు. ఇలాంటి వాటికి పిల్లలు అలవాటు పడి తప్పుడు మార్గం లోకి వెళ్ళే అవకాశం ఉన్నది అని గుర్తు చేశారు. కావున ప్రతి ఒక్కరికీ సామాజిక బాధ్యత ఉండాలని ఇలాంటివి బహిరంగంగా చేయడం మానుకోవాలని అన్నారు. బహిరంగంగా మద్యం తాగడం ఎదుటివారికి ఇబ్బంది కరంగా ఉంటుంది ఇలాంటివి చేయడం బాధ్యతగల పౌరుల లక్షణం కాదు అన్నారు. పట్టణ న్యూసెన్స్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తాం అన్నారు.మైనర్ పిల్లలకు మద్యం, పొగాకు ఉత్పత్తుల లాంటి మత్తు పదార్థాలను అమ్మవద్దు అని హెచ్చరించారు. వీటి వల్ల పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడి నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నదని, పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుంది అని గుర్తు చేశారు.

# మృతుడి కుటుంబానికి ఏపూరి సోమన్న ఆర్థిక సహాయం

.నాగారం మార్చి 22 ప్రభాతవార్త



నాగారం మండల కేంద్రానికి చెందిన దున్నపోతుల వెంకన్న ఇటీవలే మృతి చెందగా ప్రజా యుద్ధ నౌక డా.ఏపూరి సోమన్న శనివారం మృతుని కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట లక్ష డప్పుల కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు చిప్పలపెల్లి మల్లేష్ మచ్చ నర్సయ్య కందుకూరి రవి వేముల నాగరాజు గుడిపాటి కోటేష్ వంగూరి నరేష్ వేంపటి మధు తదితరులు ఉన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 22 ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. స్థానిక జైహింద్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన బిజెపి మండల పార్టీ విస్తృతత స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం వన్ నేషన్, వన్ ఎలక్షన్ ఫలితంగా దేశం మరింత పురోభివృద్ధి చెందుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మరింత పార్టీని బలోపేతం చేయాలన్నారు. నారాయణపురం మండలంలో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయన్నారు. దీంతో రైతులు కొద్ది పాటి బోరు బావుల కింద సాగు చేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సాగునీటి వనరులు లేని నారాయణపురం మండలానికి శివన్నగూడెం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలన్నారు. సమావేశ అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో డిటి మమతకు అందజేశారు.




బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, భాస్కర నర్సింహ, జక్కర్తి భిక్షం, నందగిరి జగత్‌కుమార్, బండమీది కిరణ్, సంపతి సుధాకర్‌రెడ్డి, కట్కూరి వెంకటేశం, కోడూరి బీరప్ప, హతీరాం, గూడూరు ఇంద్రసేనారెడ్డి, నర్రి నర్సింహ, ఆత్కూరి రాములు, జక్కర్తి నర్సింహ, గోదుమగడ్డ వెంకట్‌రెడ్డి, ఎలిజాల శ్రీను, ఏనుగు బుచ్చిరెడ్డి, బద్దం యాదయ్య, వీరమల్ల జంగయ్య, సూరపల్లి శివాజీ, మల్లేశం, కొర్ర నరేందర్, సామ వెంకట్‌రెడ్డి, నెల్లికంటి శ్రీశైలం, గూడూరు మంజునాథ్‌రెడ్డి, కట్కూరి శ్రీకాంత్ తదితరులున్నారు.

## మాజీ ప్రధాని వాజ్‌పాయి శత జయంతి వేడుకలు

చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయి శత జయంతి ఉత్సవాలను శనివారం చౌటుప్పల్‌లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలు కదారి కల్పన అధ్యక్షతన జరిగిన వేడుకల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వాజ్‌పాయి దేశ మౌళిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. ఆయన తీసుకువచ్చిన సంస్కరణలతో నేడు దేశం ప్రపంచ దేశాలకు ధీటుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో రామనగోని శంకర్, ఒదూడల భిక్షం, కైరంకొండ అశోక్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె చిరంజీవి, కాసుల వెంకటేశం, ఊడుగు యాదయ్య, బత్తుల జంగయ్య, చిలుకని మల్లేశం, పాలకూరల జంగయ్య, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, కదారి ఐలయ్య, ముత్యాల భూపాల్‌రెడ్డి, వనం ధనుంజయ్య, పిల్ల బుచ్చయ్య, గోశిక పురుషోత్తం, కడవేరు పాండు, తడక సురేఖ, ఊడుగు విజయలక్ష్మీ, చేకూరి వెంకటేశం, అమృతం దశరథ, గోశిక భిక్షపతి, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, వరగంటి భాను ప్రకాష్, బొల్లమోని మమత, పెద్దగోని జంగయ్య, బందారు మహేందర్‌రెడ్డి, ఊదరి రంగయ్య, శ్రీశైలం, బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్‌రెడ్డి తదితరులున్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ బేడ బుడగ జంగాల హక్కుల దండు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దామోదర రాజ నర్సింహ, ఎంపీ చామల, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెల్లి చంద్రయ్య, తూర్పాటి శంకర్, పస్తం యాదయ్య, టి.దశరథ, ఎస్.సుదర్శని, గంగరాములు, భుజంగము, మహంకాళి, లింగస్వామి, యాదయ్య, జంగయ్య, యాదయ్య, వెంకటేశం, నరసింహ, శ్రీను తదితరులున్నారు.



## భవన నిర్మాణ కార్మికులకు మీసేవలో తంబ్ విధానాన్ని వెంటనే తొలగించాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 22 ప్రభాతవార్త




భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో నమోదు చేయుటకు మీసేవలో ఏర్పాటు చేసిన తంబు విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇబ్రహీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నారాయణపురంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం కొప్పు సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి తమ సంఘం నిరంతరం పాటుపడుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, దుబ్బాక సంజీవ, చిలువేరు అంజయ్య, కార్మికులు తదితరులున్నారు.

# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

బీబీనగర్, మార్చి 22 ప్రభాతవార్త:




మండలంలోని మక్త అనంతారం గ్రామంలో ని ప్రాథమిక పాఠశాల ఆవరణలో సనైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాధురాం ఐ హాస్పిటల్, లోరా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత కంటి పరీక్ష, ఉచిత ఫిజియోథెరపీ, ఆక్యుపంక్చర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎస్వీ రామరాజు మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సనైజ్ ట్రస్ట్ అధ్యక్షులు సుందర్ రావు, కార్యదర్శి ఎం. శ్రీకాంత్, కోశాధికారి ఎన్. రామయ్య, సభ్యులు టి రాజు, లారా ఆసుపత్రి డాక్టర్ బి. కారుణ్య, ఫిజియోథెరపీ డాక్టర్ బి. అనిల్, సాధురం ఐ హాస్పిటల్ డాక్టర్ నవీన్ భాష, కోఆర్డినేటర్ యాదగిరి, ఉపాధ్యాయులు సుధర్మారెడ్డి, గీత, హేమలత సంధ్యారాం పాల్గొన్నారు.

## ఉగాది అక్షర సేవా పురస్కారం అవార్డు గ్రహీతలు వీరే

చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని అక్షర కళా భారతి సాంస్కృతిక సంస్థ 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ విశ్వావసు నామ ఉగాది సంబరాలను ఈ నెల 29న స్థానిక గట్టు శ్రీరాములు గార్డెన్స్‌లో నిర్వహించడం జరుగుతుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా॥కూరెళ్ల విఠలాచార్య, అధ్యక్షులు మోటె సత్తయ్య, ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలను పురస్కరించుకుని విశ్వావసు నామ ఉగాది అక్షర సేవా పురస్కారంకు హైదరాబాద్‌కు చెందిన సిఎండి ఆఫ్ ఆర్కో గ్రూప్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుమ్మి రాంరెడ్డిని, శ్రీ విశ్వవసు నామ ఉగాది అక్షర సాహిత్య పురస్కారంకు హైదరాబాద్‌కు చెందిన డా॥దాసోజు పద్మావతిలను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. శ్రీక్రోదినామ సం.ర అక్షరసేవా పురస్కారంకు దేవరకొండకు చెందిన ప్రముఖ సాహితీ సేవా మూర్తి వనం చంద్రమౌళి, క్రోదినామ సం.ర అక్షర సాహితీ పురస్కారంకు భువనగిరి చెందిన ప్రముఖ కవి విమర్శకులు దండమూడి శ్రీచరణ్‌లను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. అక్షర కళా భారతి ప్రస్తానంలో మొదటి సారిగి ఎదునోజు నర్సింహాచార్య సిద్ధాంతి పురస్కారంకు రాళ్ళ శివరామాచార్యులు, బడుగు బలరాములు యక్షగాన కళా రత్న పురస్కారంకు చౌటుప్పల్‌కు చెందిన యక్ష కళాకారుడు యాట వెంకటేశంలను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. వీరికి ఉగాది కవి సమ్మేళన కార్యక్రమంలో అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

## ముత్యాలమ్మ దేవాలయానికి మైక్‌సెట్ బహుకరణ

చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయానికి పట్టణానికి చెందిన చిలువేరు మంగయ్య-సుశీలమ్మ దంపతులు ఆలయానికి మైక్‌సెట్‌ను శనివారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాభివృద్ధి కోసం తనవంతు శక్తి వంచన లేకుండా పాటుపడతానన్నారు. ఆలయానికి మైక్‌సెట్‌ను అందించిన మంగయ్య దంపతులను ఆలయ కమిటీ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సందగళ్ల సతీష్‌గౌడ్ తదితరులున్నారు.

### స్పీడుబ్రేకర్లు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు వినతి

భువనగిరి రూరల్ మార్చి 22 ప్రభాతవార్త



:పట్టణ కేంద్రంలో పలు కూడలిల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ఆధ్వర్యంలో శనివారం మున్సి పల్ కమిషనర్ రామలి ంగం కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్ట కేంద్రంలోని బస్వాపురం రోడ్డులో గల కిసాన్ నగర్, రైల్వే అండర్ పాస్, హుస్సేనాబాద్ చౌరస్తా కూడలిల వద్ద స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనదారులు వేగంగా వచ్చి ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,వాహనదారులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి ప్రభుత్వ భూములను సంరక్షించాలి

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

ధరణి పెండింగ్ లను వారంలోపల పూర్తి చేయాలని జిల్లాలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లాలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలోని ఆర్డీఓ లు, తహాసీల్దార్ లు, రెవిన్యూ అధికారులతో ధరణి సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి నందు ప్రతిరోజుతహసీల్దార్లు సమయంలోపలనే లాగిన్ అవ్వాలని,గిఫ్ట్ రిజిస్ట్రేషన్స్ పై ఏమైనా పిర్యాదులు వస్తే అదేరోజు ఆ రిజిస్ట్రేషన్ కి సంబందించిన వివరాలు ఈ సెక్షన్, కలెక్టరేట్ ]కి పంపించాలని ఆదేశించారు.మీ సేవ కేంద్రాలను తనిఖీ లు చేయాలని సూచించారు.కోర్ట్ కేసు లకి, లోకాయుక్త లకి సంబందించి మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి చర్చిస్తూ కౌంటర్ కాపీ,అకనాలెడ్జిమెంట్ అలాగే చివరి ఆర్డర్ కాపీ ప్రతిది తహసీల్దార్ కార్యాలయంలో ఉంచాలని అలాగే ఒక కాపీ కలెక్టరేట్ కి పంపించాలని అన్నారు.సంవత్సరం వారీగా పహణి రికార్డులు స్కాన్ చేసేటప్పుడు గ్రామాలవారీగా ఎన్ని పేజీ లు స్కాన్ చేసారో తెలియపర్చాలని అన్నారు.ప్రభుత్వ భూములకి సంబంధించి ప్రతి ఇంచు కబ్జాలకి గురి కాకుండా కాపాడాల్సిన భాధ్యత రెవిన్యూ అధికారులదేనని అన్నారు.ప్రభుత్వభూములు అలాగే పట్టా భూములు సేకరించి సోషల్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కి కేటాయించిన భూముల వివరాల పంచనామాలలో హద్దులు, విస్తీర్ణం తో కూడిన వివరాలు గ్రామాల వారీగా తహసీల్దార్ కార్యాలయంలో ఉండాలని తెలిపారు.బఅసంపూర్తిగా ఉన్న 2 బి హెచ్ కే ఇండ్లకు పూర్తి చేయుటకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు.ప్రభుత్వం ఇసుక విధానం నందు చాలా కఠినంగా ఉంది కాబట్టి ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరకు లబ్దిదారులు ఆన్లైన్ లో బుక్ చేసుకుంటే సరఫరా చేయాలని అలాగే ప్రభుత్వ పనులకి, సి సి రోడ్లకి టాక్స్ చెల్లిస్తే సరఫరా చేయాలని తెలిపారు. సీజ్ చేసిన వాహనాలకి సంబందించిన వివరాలను కలెక్టర్ సెక్షన్



కి పంపిన తదుపరి అనుమతి ఇచ్చిన తర్వాతనే వదలాలని మొదటి సారి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే 5000 ఫైన్ తో పాటు 1 లక్ష రూపాయలు బైండవోట్ చేయాలని రెండోసారి అక్రమ ఇసుక రవాణాలో దొరికితే 15000 ఫైన్ విధించాలని తెలిపారు.ప్రతి తహసీల్దార్ కార్యాలయం నుండి అలాగే డివిజనల్ కార్యాలయం నుండి ఇద్దరు జూనియర్ అసిస్టెంట్స్ ని మీసేవ టెక్నీకల్ ట్రైనింగ్ కొరకు పంపించాలని అలాగే ప్రమోషన్స్, ఇంక్రిమెంట్ వివరాలు పంపించాలని తెలిపారు.ఎస్ సి, ఎ స్టీ అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించాలని, సివిల్స్ రైట్స్ డే ఎక్కువ మొత్తంలో జనాభ హాజరు అయ్యేలా చూడాలని తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించెటప్పుడు ప్రతినిధులకి అనేక్సర్స్ ఇవ్వాలని, ఫారం 6,7,8 పరిష్కరించేటప్పుడు దరఖాస్తుల అకనాలెడ్జ్ మెంట్ వివరాలను అలాగే స్పీడ్ పోస్ట్ వివరాలను కార్యాలయంలో ఉంచాలని ఎన్నికల కమిషన్ వారు ఆకస్మిక తనిఖీలు చేపట్టే అవకాశం ఉందని అన్నారు.ఈ సమావేశం లో ఆర్డీఓలు వేణుమాధవరావు,సూర్యనారాయణ, శ్రీనివాసులు, ఎ ఓ సుదర్శన్ రెడ్డి, సుపారిటెండెంట్లు సాయి గౌడ్, శ్రీనివాసరావు, శ్రీలత, తహసీల్దార్ లు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జెమిని ఎన్నికలతోనే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుంది

భువనగిరి రూరల్ మార్చి 22 ప్రభాతవార్త




:భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం అధ్యక్షతన శనివారం వన్ నేషన్,వన్ ఎలక్షన్ కార్యక్రమ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎలె చంద్రశేఖర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కార్యక్రమ కన్వీనర్ పాదరాజు ఉమాశంకర్ లు హాజరై మాట్లాడుతూ 1.75 కోట్ల సంపద అదనంగా ప్రజల సంక్షేమానికి ఉపయోగించవచ్చని,జమిలి ఎన్నికల అభిప్రాయ సేకరణకై మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేశారని, జమిలి ఎన్నికలతో దేశం మరింత అభివృద్ధి పదం లో ముందుకు పోతుందని సూచించారు. అంబేద్కర్ కూడా జమిలి ఎన్నికలతోనే దేశం అభివృద్ధి చెందుతుంది అని విశ్వసించే వారు అని గుర్తు చేశారు. దేశ స్వాతంత్రం తర్వాత జరిగిన ఎన్నికలు జమిలి పద్ధతి లోనే జరిగేవి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అధికార దాహం తో జమిలి వ్యవస్థను విచ్చిన్నం చేసినట్లు తెలిపారు. పార్టీలకతీతంగా జమిలి ఎన్నికల పైన ఉన్న సందేహాలు నివృత్తం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వన్ నేషన్ వన్ ఎలెక్షన్ తో దేశం ఆర్థిక పురోగతిని సాధిస్తుందన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆకవరం పై జయంతి, సుర్వి శ్రీనివాస్, నీలం రమేష్, దుర్గాపతి లక్ష్మీ ణనారాయణ,పట్నం కపిల్, ఉడుత భాస్కర్, ఇంద్ల సత్యవతి, బెజ్జంకి రామకృష్ణారెడ్డి,యటా వెంకట్, మెడి కోటేశ్, రత్నపురం శ్రీశైలం, బబ్బు క్రాంతి, నాగరాజు, కానుకుంట్ల రమేష్, దాసరి స్వామి, కొలిచేలిమ మల్లికార్జున్, పెంట బోయిన నాగరాజు, నల్లమాస వెంకటేష్, పుల్ల శివ,కొల్లోజు సతీష్, పోతంశెట్టి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రత్యేటూరిజం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

పవిత్రమైన రంజాన్ మాసంలో ఇచ్చే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న సంతోషి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రంజాన్ మాసంలో నెల అంతా ఎంతో నిష్టతో కఠినమైన ఉపవాసం తో ప్రార్థనలు చేస్తారని తెలిపారు. కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుండి కూరగాయల మార్కెట్ నందు ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఇస్తున్నారని అభినందనలు తెలిపారు. రంజాన్ పండుగను కులమతాలకు అతీతంగా సోదరభావంతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ



కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఉండ్రుగొండ గిరిదుర్గం డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్.ఊర రామమూర్తి యాదవ్, పి.సి.సి.అధికార ప్రతినిధి ధారావత్ వెంకన్న నాయక్ , ఏజిపి షఫీ ఉల్లా, మాజీ కౌన్సిలర్ లు తండు శ్రీనివాస్ గౌడ్, జ్యోతి కరుణాకర్,వల్దాస్ దేవేందర్, నేరెళ్ల మధు గౌడ్,పిల్లల రమేష్ నాయుడు, ఫారుఖ్, సాజిద్ ఖాన్, యాట వెంకన్న, దండ అరవింద్ రెడ్డి, గాయం కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 8 కోట్ల బడ్జెట్ తో గీత కార్మికుల సంక్షేమం ఎలా చేపడుతారు:

ఆత్మకూరు(ఎం) మార్చి 22 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 202526 బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 68 కోట్లు మాత్రమే ప్రకటించారన్ని, వీటితో గీత కార్మికుల అభివృద్ధి వారి సంక్షేమం ఎలా జరుగుతుందని ప్రభుత్వాన్ని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు ప్రశ్నిస్తున్నామని అని తెలిపారు. మండల కేంద్రంలోని కల్లుగీత కార్మిక సంఘం మండల ముఖ్య నాయకుల సమావేశంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేస్తూ,గీత కార్మికుల సేఫ్టీ కిట్టుల కోసమే 200 వందల కోట్లు కావాల్సి ఉందన్నారు. బడ్జెట్ లో అధిక మొత్తంలో నిధులు కేటాయించకుండా వృత్తిదారులందరికీ ఎలా ఇస్తారని, ప్రమాదాలను ఎలా అరికడతారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేసి కల్లుగీత కార్మికుల యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 2 లక్షల రూపాయల రుణాలు ఇవ్వడం కోసం, వృత్తిలో గాయపడిన మృతి చెందిన కుటుంబాలకు రావాల్సిన పెండింగ్ ఎక్స్గ్రేషియాలకు 7 కోట్ల రూపాయలను విడుదల చేయడం కోసం, ప్రతి గీత కార్మికునికి మోటార్ సైకిల్ ఇవ్వడం కోసం తదితర అవసరాలకు టాడి కార్పొరేషన్ కు కనీసం 2000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.గత బడ్జెట్లో కేటాయించిన డబ్బులు కూడా ఇప్పటి వరకు విడుదల చేయలేదనీ, ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం గౌడ్, మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్, మండల అధ్యక్షుడు రంగా సత్యనారాయణ గౌడ్, మండల ఉపాధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్, సారా ఐలయ్య గౌడ్, జిల్లా నాయకులు తాళ్లపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకే మిర్యాలగూడ దిక్సూచి కావాలి

### -ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు ఘనస్వాగతం

### -వైజంక్షన్‌కు భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు

మిర్యాలగూడ, మార్చి 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం మొత్తంలో మిర్యాలగూడ కేంద్రాన్ని దిక్సూచిగా చేసుకొని ఆదర్శవంతమైన రాజకీయాలు నెరపాలి అని సిఎల్పి మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. శాసనసభ్యుల కోటా నుండి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌మిర్యాలగూడకు తొలిసారిగా వస్తుండడంతో మాడ్గులపల్లి నుండి భారీ వాహనా శ్రేణిలో అభిమానుల కోలాహల మధ్యపార్టీ శ్రేణులు భాణసంచాకాల్చిస్తూ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఓపెన్‌టాప్ జీపుపై ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి పార్టీ అభిమానులు, కార్యకర్తలకు, నాయకులకు అభివాదం తెలుపుతూముందుకు సాగారు. మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాలతో





పాటు నాగార్జునసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాలకు చెందినఅశేష జనసందోహం మధ్య హాటసంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఎదుట ఎంపి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూపార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు లభిస్తుందని అందుకు నిదర్శనమే శంకర్‌నాయక్ ఎమ్మెల్సీ పదవి అన్నారు.మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అందరూ ఐక్యతతో పనిచేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, సీనియర్ నాయకులు దీరావత్ స్కైలాబ్‌నాయక్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్,పగిడి రామలింగయ్యయాదవ్,చిరుమర్రి కృష్ణయ్య, పొదిల వెంకన్నయాదవ్, కాకునూరి బసవయ్యగౌడ్, సారెడ్డి శంకర్‌రెడ్డి, అవుల దేవేందర్‌రెడ్డి, 25వ కౌన్సిలర్ గోదాల జానకీరాంరెడ్డి, చిలుకూరి బాలు, దశరనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజలంతా సుఖ సంతోషములతో జీవించాలి

**- పాడి పంటలు పుష్కలంగా లభించాలి**

**- మనదేశం ప్రపంచంలో అగ్రస్థాయిలో ఉండాలి**

**- శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామివారి మంగళ శాసనములు**

*మేళ్ళచెరువు మార్చి 22 ప్రభాతవార్త*





స్థానిక శ్రీనగర్ కాలనీలో శనివారం జరిగిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామివారి 27వ కళ్యాణ బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో శ్రీవిశ్వావసునామసంవత్సరం నూతన సంవత్సరం పంచాంగమును శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామివారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన జీయర్‌స్వామివారు మాట్లాడుతూ శ్రీ విశ్వా వసునామ సం వ భారత ప్రజలంతా సుఖ సంతోషములతో జీవించాలని, పశు సంపద పెరగాలని, పాడిపంటలు పుష్కలంగా లభించాలని మన భారతదేశం ప్రపంచంలో అగ్ర స్థాయిలో ఉండాలని ఆశీర్వదిస్తూ మంగళ శాసనములు చేశారు. ప్రజలంతా ప్రతి నిత్యం భక్తి శ్రద్ధలతో దేవాలయములను దర్శించాలని, ప్రతి ఆలయంలో, ప్రతినిత్యం దైవనామ స్మరణ కార్య క్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, భక్తులు దేవాలయాలను భక్తిగా అభివృద్ధి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు గోవులను భక్తిగా పెంచాలని, మొక్కలు నాటి చెట్లను పెంచాలని, పర్యావరణమును కాపాడుకునేందుకు శ్రద్ధ చూపాలని కోరారు. మై హోం తోపాటు మేళ్లచెరువు గ్రామం, మేళ్లచెరువుతోపాటు మై హోం మహా సిమెంట్ పరిశ్రమ దిన దినాభివృద్ధి చెందాలని,మేళ్లచెరువు దేశంలో ఉన్నతమైన మంచి గుర్తింపు స్థానంలో ఉంటుందని ఆశీర్వదించి మంగళశాసనములు చేశారు. ఈ కార్య క్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిళ రామానుజ జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్‌స్వామితోపాటు రామనుజదాసులు జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, మునగాల రామమోహన్‌రావు అరుణతోపాటు పరిశ్రమ యాజమాన్య కుటుంబ సభ్యులు, అన్ని విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో వేద పండితులు, భారీ

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు చేస్తాం

**-మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

*మిర్యాలగూడ, మార్చి 22 ప్రభాతవార్త*



ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్‌లో మరిన్ని ప్రజా ఉద్యమాలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై మిర్యాలగూడ బైపాస్‌లో ప్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలనిసిపిఎం అధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. బైపాస్‌లోని వైజంక్షన్ వద్ద నుండి నందిపాడ్ చౌరస్తా మీదుగా టాకా రోడ్డు పొట్టి శ్రీరాములు చౌరస్తా, రాజీవ్‌మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ప్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని,ప్రజల ప్రాణాలను కాపాడాలని నినాదాలు చేస్తుండగా ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ పాదయాత్రను రంగారెడ్డి ప్రారంభించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయంలో డిఏఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ బైపాస్ రోడ్డులో ప్లైఓవర్ బ్రిడ్జిలు లేకపోవం వల్ల నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని,దింతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, ఎంతో మంది శాశ్వత అంగవైకల్యం అయ్యారన్నారు. వైజంక్షన్ నందిపాడ్ చౌరస్తా రవీంద్రనగర్ క్రాస్ రోడ్ చింతపల్లి బైపాస్ ఈదులగూడ వద్ద ప్లై ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల అతివేగంగా వచ్చే వాహనాల కారణంగా ప్రమాదాలుజరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రమాదాలను అరికట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం 4 ప్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తామని గత అరు నెలల క్రితంసంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేత శంకుస్థాపన భూమి పూజ చేయించారన్నారు. ప్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రభుత్వంతక్షణమే నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని, లేని పక్షంలో ప్రజలను సమీకరించి ప్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాల కోసంరిలే నిరాహారదీక్షలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీష్‌చంద్ర, సత్యనారాయణరావు,గాదె పద్మ, జిల్లా నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, పాదూరి శశిధర్‌రెడ్డి, జిల్లా మహిళాఅధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, వినోద్, రెమిడాల పరుశురాములు, చౌగాని సీతారాములు, అయూబ్, ఎండి అంజద్, అరుణ, దేశిరాంనాయక్, వాడపల్లి రమేష్, మాధవరెడ్డి, క్రాంతి, జగన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ రోడ్ లో గల కాకతీయ హైస్కూల్ పరీక్షా కేంద్రాన్ని శనివారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షను, నిర్వహించిన తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు.ప్రశ్న పత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో వచ్చార, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో తాగునీటి వసతి, విద్యుత్తు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. జిల్లాలో 11901 విద్యార్థులకు గాను 11876 మంది విద్యార్థులు హాజరుకాగా 25 మంది గరిహాజరయ్యారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సూర్యాపేట తాసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్డెంట్ శ్రీహరి ఉన్నారు.

# సబ్ జైలు ను సందర్శించిన ప్రధాన న్యాయమూర్తి

**ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలి**

*భువనగిరి రూరల్ మార్చ్ 22 ప్రభాతవార్త :*



జిల్లా కేంద్రంలోని సబ్ జైలు ను శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడుతూ జైల్లో వారికి కలిపిస్తున్న వసతుల గురించి తెలుసుకున్నారు. జైల్లో సత్ప్రవర్తన కలిగిఉండి కేసులలో అర్హులైన వారికి న్యాయ సహాయం చేస్తామని తెలిపారు. కోర్టుకు ఖైదీల హాజరు తీరు సమీక్షి ంచారు. అనంతరం జైలు సూపరింటెండెంట్ నెహ్రూకు తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవ సంస్థ కార్యదర్శి వి. మాధవిలత పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**-ప్రజావాణిలో జంగంపల్లి రైతులు చేసిన ఫిర్యాదులపై విచారణ**

**-కారోబార్ రికార్డ్ అసిస్టెంట్ అక్రమంగా పహాని టెంపర్ చేస్తున్నట్టు గుర్తింపు**

**-సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటూ ఆదేశం**

*-యాదగిరిగుట్ట మార్చి 22 ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట మండల తాసిల్దార్ కార్యాలయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నాయబ్ తాహశీల్దార్ సిబ్బంది తో ధరణి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టేషన్ కి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. కోర్ట్ రిజిస్టర్ ని పరిశీలించారు. మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలి అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. కుల ధ్రువీకరణ ఇతర సేవలను వెంటనే పరిష్కరించాలన్నారు. మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్ లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రజావాణిలో జంగంపల్లి రైతులు తమ పేర్లపై ఉన్న భూములను అక్రమంగా వేరే వ్యక్తుల పేర్లపై మార్చుతున్నారని తప్పుడు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు పై వెంటనే స్పందిస్తూ. ఈ ఫిర్యాదులపై ఆర్డీవోకు సమగ్ర విచారణ చేయాలని ఆదేశించగా.. విచారణ చేపట్టిన ఆర్డీవో ప్రాథమికంగా సేకరించిన విచారణ ఆధారంగా రైతులు ఫిర్యాదు చేసిన భూములు కబ్జాలో ఉండడంతో పాటు ధరణిలో కూడా ఉన్నారు కేవలం పహానిలలో పేర్లు మార్చినట్టుగా గుర్తించారు. రైతులు భయపడాల్సిన అవసరం లేదని కేవలం పహానీలలో మాత్రమే పేర్లు మార్పులు జరిగాయని తెలిపారు. రికార్డ్ అసిస్టెంట్ ఇంత పకడ్బందీగా పహానిలో పేర్ల మార్పులు ఎలా చేస్తున్నారు ఆనే కోణంలో సమగ్ర విచారణ చేసి ఎట్టి పరిస్థితిలో ఇలాంటి వ్యక్తులను వదిలేయడం లేదని రైతుల యొక్క హక్కులను కాపాడుతూ ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



# అధికారుల పాలనల్లో కుంటుపడిన గ్రామాల అభివృద్ధి

ఆలేరు మార్చి 22 ప్రభాతవార్త

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు. శనివారం ఆలేరు పట్టణం లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాల్లో అనేక సమస్యలు పేరుకపోయి ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధం పడకేసిందని,వీధి లైట్లు, పరిశుభ్రత లేక కుక్కలు , కోతుల బెడద తో ప్రజలు అనేక అవస్థలు పడుతున్న ప్రత్యేక అధికారుల పాలనలో



పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. పటేల్ గూడెం, శ్రీనివాసపురం గ్రామాలలో త్రాగునీరు లేక, గ్రామపంచాయతీ నుండి మిషన్ భగీరథ వాటర్ సప్లై లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వెంటనే అధికారులు పట్టించుకుని నీటి ఎద్దడిని తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేక గ్రామాల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నదని, తక్షణమే ప్రభుత్వం పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శవర్గ సభ్యులు జూకంటి పౌలు, నల్ల మాస తులసయ్య, మండల కమిటీ సభ్యులు మిట్ట శంకరయ్య, అందె అంజయ్య, చౌడబోయిన యాదగిరి పాల్గొన్నారు.

# కాటపల్లి బ్రిడ్జి వద్ద రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి

మోటకొండూర్ మార్చి 22 ప్రభాతవార్త

క్తాటపల్లి బ్రిడ్జి వద్ద ఆగిపోయిన రోడ్డు బి టి నిర్మాణం వెంటనే పూర్తిచేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సి పి ఐ సహయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన శనివారం మండల పరిధిలోని కాటపల్లి బ్రిడ్జి వద్ద రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో రోడ్డు పై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయగిరి మోత్కూరు ప్రదాన రోడ్డు గత ఐదు సంవత్సరాలుగా కాంట్రాక్టర్ నిరక్ష ్యంతో వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు . రాయగిరి నుండి కాటపల్లి వరకు ఫార్మేషన్ తో పాటు బీటీ పోసి అక్కడి నుండి ముత్తిరెడ్డిగూడెం వరకు కలపకుండా రోడ్డును ఆపి గత రెండు సంవత్సరాలుగా ఈ రోడ్డుపై వెళ్తన్న ప్రజలు ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కంకర రోడ్డు ఉండడం ద్వారా ఇసుక డస్ట్ తో బస్సు వాహనము అతివేగంగా వెళ్ళినప్పుడు వెనుక



వచ్చే ట్రక్కుల గాని మోటార్ బైక్ లు గాని గాలి స్పీడ్ గా వెళ్ళినప్పుడు బాగా దుమ్ము విపరీతంగా లేచి ప్రయాణికులకు ఎక్కడ వైపు వెళ్లాలని తెలియక రోడ్డుపై నుండి కింద పడిపోతున్నారని , ఇప్పటి వరకు ఆరుగురు వ్యక్తులు చనిపోవడం జరిగినదని, పెద్ద పెద్ద లారీలు ట్రక్కులు కూడా సైడ్ లకు వెళ్ళినప్పుడు కనపడక ట్రక్కులు కూడా బోల్తా పడుతున్నాయని అన్నారు.ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులను పూర్తిస్థాయి బీటీ రోడ్డును నిర్మించాలని లేని పక్షంలో భారతకమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి గాధగాని మాణిక్యం, ఆలేటి బాలరాజు,పశువుల నరసింహ ,మంచాల రాధమ్మ, బోలగాని అశోకు ,పైల రామిరెడ్డి, నల్ల రాములు ,సుదర్శన్ ,మంచాల పద్మ ,మచ్చ సూర్యనారాయణ,బొంగు బిక్షం,శనిగరం భాగ్యమ్మ ,పిట్టల కరుణాకర్, బీరకాయల మధు, వాకిటి రవీందర్ రెడ్డి, నరసింహా, పల్లె శ్రీనివాస్

# అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం చట్టాలు చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 22 ప్రభాతవార్త

అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులందరికీ సంక్షేమ చట్టాలు రూపొందించాలని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్యగౌడ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను లు అన్నారు. శనివారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో శిల్పకళా బిల్డ ంగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం దిష్టిబొమ ్మను దగ ్ధం చేసి మాట్లాడుతూ హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో నిర్వహించను న్న అసంఘటిత రంగ కార్మికుల ధర్నాలో పాల్గొనడానికి వెళుతున్న కార్మికులను అక్రమ అరెస్ట్ చేసి రైతు వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారిందని అన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ , ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్, బీడి కార్మికులు, హమాలీ కార్మికుల సమస్యలను ప్రభుత ్వం



దృష్టికి తీసుకు వెళ్లి వారికి సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు కోరే విషయంలో నిర్వహించిన ధర్నాను ప్రభుత్వం భగ్నం చేయడానికి ప్రయత్నించింది కానీ వారి సమస ్యలను పట్టించుకోలేదని విమర్శించారు. 55 సంవత్సరాలు దాటిన ప్రతి కా ర్మికుడికి రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని, కార్మికులకు సంక్షేమ భవనాలు నియోజకవర్గాల్లో అన్ని వసతులతో నిర్మించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరా పార్ ్క ధర్నాకు వెళుతున్న నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాని ్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా జయకృష్ణ, ములకలపల్లి పద్మ,షేక్ ముస్తాఫా, కంచుపాటి రాంబాబు,నకిరెకంటి అంజయ్య,బుద్దె నర్సింహారావు,కసా ్తల శాంతయ్య, కూరాకుల వీరనాగేశ్వరరావు,నరేష్,గోపి,సైదులు,వెంకటేశ్వర ్లు, ప్రభాక ర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రికరణకు చేయూత

## నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ !!

## మండల వ్యవసాయ అధికారిని రమాదేవి

మోటకొండూర్ మార్చి 22 ప్రభాతవార్త

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ సామాగ్రి రైతులకు ఇవ్వనున్నారు అందులో భాగంగా మండల కేంద్రంలో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని రమాదేవి రైతులకు సూచించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఇచ్చే పరికరాలు బ్యాటరీ స్పేర్ పంపులు, తైవాన్ పంపులు, రోటవేటర్లు, కేజీ వీల్స్, కల్టివేటర్ 40 శాతం సబ్సిడీ మీద మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు దీనికి రైతులందరూ ఈనెల 25వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని మండల రైతులకు సూచించారు మహిళల రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు అందుకు సంబంధించిన జిరాక్స్ లు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, అప్లికేషన్ ఫామ్ కు జతపరిచి సంబంధించిన రైతు వేదికలలో ఇవ్వాలని రైతులకు సూచించారు

# సూర్యాపేటలో జరిగే సిపిఐ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి



హుజూర్ నగర్ టౌన్, మార్చి 22 ప్రభాతవార్త :

ఈనెల 24న జిల్లా కేంద్రం సూర్యాపేటలో జరిగే జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం హుజూర్ నగర్ పట్టణం లోని సిపిఐ పార్టీ కార్యాలయం అను మాల లింగయ్య భవన్ లో జరి గిన ముఖ్య నాయకుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఈ జనరల్ బాడీ సమావేశానికి ము ఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పల్లా వెంక టరెడ్డి, బొమ్మగాని ప్రభాకర్ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, గన్న చంద్రశేఖర్ ఇతర రాష్ట్ర జిల్లా పార్టీ నేతలు పాల్గొంటారని తెలి యజేశారు. క్షేత్రస్థాయిలో పార్టీని అభివృద్ధి చేసుకొని ప్రజా పోరాటాలు, ఉద్య మాలు చేయాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లావుల రాము లు. సిపిఐ నాయకులు కంబాల శ్రీనివాస్, మామిడి వెంకటేశ్వర్లు, మామిడి నరసయ్య, మీసాల వెంకటేశ్వర్లు పాల్గొ న్నారు.

# నేడు హుజూర్నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ పర్యటన

హుజూర్నగర్ (గరిడేపల్లి), మార్చి 22, ప్రభాతవార్త :



హుజూర్నగర్ నియోజకవర్గంలో ఆదివారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాల ఉత్తంకుమార్ రెడ్డి పర్యటించనున్నారు. జాన్పహాడ్ దర్గా తోపాటు హుజూర్నగర్ పట్టణంలో ఆయన పర్యటించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. జాన్ పహాడ్ దర్గాకు మంత్రి మధ్యాహ్నం చేరుకుని 12 గంటల నుంచి రెండు గంటల వరకు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం హుజూర్నగర్ పట్టణంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఉగాది పండుగ రోజు ముఖ్యమంత్రి పర్యటనపై అధికారులతో మంత్రి ఉత్తమ్ చర్చించనున్నారు.

# యువతిపై అత్యాచారం, దాడి కేసులో మూడవ నిందితుని అరెస్ట్

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 22 ప్రభాతవార్త

ఈనెల 18న ఒక మహిళ, ఇద్దరు యువకులు కలిసి యువతిపై దాడి చేయడంతోపాటు అత్యాచారానికి పాల్పడిన కేసులో చివరి మూడవ నిందితుడు లచ్చిమళ్ల హ రీష్‌ను అరెస్ట్ చేసినట్లు సిఐ జి.చరమందరాజు శనివారం సిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. నిందితుడు హరీష్ తన స్నేహితుడైన ప్రమోద్‌కుమార్, స్వామి రోజాలు ఈనెల 18న స్నేహితురాలైన యువతిని తమ వెంట కారులో తీసుకువెళ్లి ఇద్దరు యువకులైన నూకతొట్టి ప్రమోద్‌కుమార్, లచ్చిమళ్ల హరీష్ లు తమతో శారీరకంగా కలవాలని ఒత్తిడి చేయగా ఒప్పుకోకపోవడంతో ఈ ఇద్దరితోపాటు ఇంకొక స్నేహితురాలైన స్వామి రోజాలు కలిసి ఆమెపై దాడి చేసి గాయపరిచిన విషయం తెలిసిందే అన్నారు. నిందితుల్లో ఇద్దరైన స్వామి రోజా, నూకతొట్టి ప్రమోద్‌కుమార్‌లను శుక్రవారం అరెస్ట్ చేశామని,తప్పించుకొని తిరుగుతు న్న లచ్చిమళ్ల హరీష్‌ను అతని ఇంటి వద్ద అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంలో సోషల్ మీడియాలో బాధిత యువతికి సంబంధించి న వివరాలను పోస్ట్ చేయడం, అలాగే సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులను అగౌరవపరిచే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.



# జర్నలిస్ట్‌లపై అక్రమ కేసులు సరికాదు

**- వెంటనే కేసులు ఎత్తివేయాలి**

**- టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు**

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 22 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లిలో పోలీసులు జర్నలిస్ట్‌లు కాంపాటి సందీప్, వెంకట్ యాదవ్‌లపై కేసులు పెట్టడం సరైంది కాదని వెంటనే కేసులు ఎ త్తి వేయాలని ఇండియన్ జర ్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ఎలక్రా ్టనిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు రాజా రమేష్, 143 జర్నలిస్ట్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు త్రిపురం రమేష్‌రెడ్డి, నాయకులు ఆత్కూరి వెంకటేష్ లు డిమాండ్ చేశారు. శనివారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్డీవో శ్రీనివాసులుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాని ్న అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ కాంపాటి సందీ ప్‌పై తహసిల్దార్ పెట్టిన అక్రమ కేసును వెంటనే వెనక్కు తీసుకోవాలని ఈ విషయంలో జిల్లా కలెక్టర్ బహిరంగ విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు. తహ సిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులతో మండలంలోని భూముల వివరాలను, ఆన్‌లైన్ స్కానింగ్ చేయడాన్ని వెలుగులోకి తెచ్చిన జర ్నలిస్ట్‌పై తమ తప్పులను సరి దిద్దుకోకుండా వాస్తవాలను వెలుగులోకి తెచ్చిన అతనిపై కేసు పెట్టడం సమంజసం కాదన్నారు. జర్నలిస్ట్‌లపై అక్రమకేసులు, దాడులు చేస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్య క్రమంలో జర్నలిస్ట్ నాయకులు ధేనుమకొండ శేషంరాజు, పిల్లలమర్రి శ్రీనివా స్, జానీపాష, తండు వెంకన్న, పాలెల్లి నరేష్, ఎరబోలు వెంకటరెడ్డి, రుద్రపంగు శా ్యమ్, లక్ష్మణ్, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద వృత్తికి అర్హత సాధించిన న్యాయవాదులు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 22 ప్రభాతవార్త



న్యాయవాద విద్య పూర్తయిన తర్వాత లా పట్టా పొంది బార్ కౌన్సిల్‌లో సభ్యులుగా నియమితులైన యువ న్యాయవాదులు సొంతంగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయడానికి నిర్వహించే జాతీయస్థాయి న్యాయవాదుల పోటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుందని, అలా నూతనంగా లా పట్టా పొంది హుజూర్‌నగర్‌లో బార్ అసోసియేషన్ సభ్యులుగా కొనసాగుతున్న ఆరుగురు పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. అలా ఉత్తీర్ణులైన వారిలో హుజూర్‌నగర్ కోర్టు పరిధిలో న్యాయవాదులుగా ఉన్న జు ట్టుకొండ సంధ్య, తెప్పని శ్రీలక్ష్మి, దాసరి మోహన్, పెండెం సాయి, భూక్య నాగరాజు, భూక్య మహేష్‌లు ఉన్నారు. ఇలా అర్హత సాధించిన న్యాయవాదులు దేశంలో ఎక్కడైనా న్యాయవాదిగా వృత్తిని కొనసాగించవచ్చు. ఆరుగురు న్యాయవాద వృత్తి అర్హత సాధించడం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డితోపాటు న్యాయవాదులు నారపురాజు శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాసరావు, జక్కుల నాగేశ్వరరావు, ఎస్. రవికుమార్, చెనగాని యాదగిరి, రమణారెడ్డి, రేణుకాదేవి, దీపిక, మీసాల అ ంజయ్య, ఎం.ఎస్. రాఘవరావు, కుక్కడపు బాలకృష్ణ తదితరులు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## లారీ ఓనర్ల సమస్యలు పరిష్కరించాలి



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 22 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లాలో ఉన్న లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హుజూర్‌నగర్ లారీఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోతి సంపత్‌రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా ట్రాన్స్‌పోర్ట్ విషయంలో ఉన్న సమస ్యలను పరిష్కరించి లారీ ఓనర్లను ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార ్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి శ్రీనివాస్, నాయకులు కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాలను పెంచేందుకు స్కిల్ హబ్

**యువతకు శిక్షణతో పాటు ఉపాధి అందించేలా కృషి**

**స్కిల్ హబ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, మార్చి 22, ప్రభాత వార్త



:జిల్లాలోని యువత నైపుణ్యతను పెంచేందుకు స్కిల్ హబ్ ఉపయోగపడు తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రేవతి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, స్కిల్ హబ్ లో అందించాల్సి న శిక్షణకు విద్యార్థులు, యువత ఎంపిక , మార్గదర్శకాలను నిర్దేశించడం కోసం కమిటీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ తర్వాత ఆసక్తి చూపే పిల్లలకు ఆంగ్లంలో మాట్లాడటం, కోడింగ్ లో బేసిక్స్ నేర్పించేందుకు వీలుగా స్కిల్ హబ్ లో కోడింగ్ ల్యాబ్, ఇంగ్లీష్ లెర్నింగ్ యాప్ లను ఏర్పాటు చేశామని అన్నారు. క్లాస్ 4 ఉద్యోగులు, పారిశుద్ధ కార్మికుల పిల్లలకు ఉచితంగా కోర్సులు శిక్షణ అందించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపై 6 నుంచి 8 వేల వరకు ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. కోర్సు లలో శిక్షణ అందించడంతో పాటు సంబంధిత యువతకు ఉపాధి లభించేలా కూడా మన వంతు సహాయం అందిస్తామని అన్నారు. స్కిల్ హబ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకొనే విధంగా చూడాలని అన్నారు. స్కిల్ హబ్ లో శిక్షణ అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా అందించగలిగితే విద్యార్థులకు మరింతగా ఉపయోగ పడుతుందని, ఆ దిశగా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. సమ్మర్ హాలీడేస్ సందర్భంగా పిల్లలకు కూడా శిక్షణ అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. కోడింగ్, ట్యాలీ, పైథాన్, మైక్రోసాఫ్ట్ , ఆంగ్ల భాష, కమ్యూనికేషన్ స్కిల్స్ లలో శిక్షణ అందిస్తూ విద్యార్థులకు సర్టిఫికేషన్ అందే దిశగా కోర్సు ల రూపకల్పన జరగాలని అన్నారు. స్కిల్ సబ్ లో మంచి నైపుణ్యం గల సిబ్బందిని నియమించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య కళ్యాణానికి రండి ..!

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 6,7వ తేదీలలో జరగనున్న శ్రీరామ నవమి, రామ య్య మహాపట్టాభిషేకం కార్యక్రమా నికి రావాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్ర టరి శైలజ రామయ్యార్, ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావులతో కలిసి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి, అర్చక సిబ్బంది ఆహ్వాన పత్రాన్ని అసెంబ్లీ లాబీలో అందజేశారు.

# వెట్టిచాకిరి కార్మికుల పొట్ట కొడుతున్న కాంట్రాక్టర్

**నెలలు తరబడి జీతాలు రాక కొర్రి. పి ఎఫ్ పేరుతో... లక్షల స్వాహా!**

**ఆందోళనకు సిద్ధమవుతున్న కార్మికులు..**

. సత్తుపల్లి మార్చ్ 22 ప్రభాతవార్త

అభం శుభం తెలియని అమాయక పేదలను వెట్టి చాకిరి చేయించుకుని వారి పేరుతో వచ్చిన డబ్బులు ప్రావిడెంట్ ( పిఎఫ్) పేరుతో కడుతున్నానని మాయ మాటలు చెప్పి శానిటేషన్ కార్మికులు పొట్టగొట్టి లక్షలాది రూపాయలు నిధులు కాంట్రాక్టర్ స్వాహా చేశారని కార్మికు లు ఆరోపిస్తున్నారు. పిఎఫ్ పేరుతో ఈఎస్ఐ పేరుతో డబ్బులు కట్ అవుతున్నాయని చెబుతున్నారు తప్ప ఖాతాలో జమ కావటం లేదని కార్మికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈతంతు గత రెండేళ్ల నుంచి కొనసాగుతుందని అడిగేవాడు ఎవడో లేక పోయేసరికి మమ్మల్ని వెట్టి సాకిరి చేయించుకొని ఇచ్చే నెలవారీ అతికొద్ది జీతం సకాలంలో ఇవ్వకుండా మూడు నెలలుగా చెల్లించడం లేదని వచ్చినప్పుడు ఇచ్చే కొద్ది జీవితంలో ప్రావిడెంట్ ఫండ్ పేరుతో ఈఎస్ఐ ల పేరుతో ఒక్కొక్కరి దగ్గర రూ 5,100 లు కట్ చేస్తున్నారని కార్మికుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. ఈ విధంగా నెలవారి కాంట్రాక్టర్ పిఎఫ్ ఈఎస్ఐ ల్ పేరుతో రెండేళ్ల నుండి లక్షలాది రూపాయలు మా పొట్టలు కొట్టి స్వాహా చేశాడని శానిటేషన్ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిఎఫ్ పేరుతో రూ 72 లక్షల వసూలు : ప్రభుత్వ వైద్యశాలలో శానిటేషన్ పేరుతో కార్మికులను ప్రైవేట్( టెండర్ ద్వారా) కాంట్రాక్టర్ నియమించుకుంటాడు. మూడేళ్ల పాటు ఈ టెండర్ దారుడు పరిధిలో నెలవారి తాత్కాలిక వేతనంతో నియమించుకుంటాడు. ప్రభుత్వ జీవో 31 ప్రకారం ప్రతి కార్మికుడికి రూ15,600 రూపాయలు చొప్పున చెల్లించాల్సి ఉండగానెలకి ఇక్కడ రూ10,500 రూపాయలు చొప్పున మాత్రమే చెల్లిస్తున్నాడు. మిగతా రూ 5,100 లు పీఎఫ్ ఈఎస్ఐ పేరుతో కాంట్రాక్టర్ వసూలు చేస్తున్నాడు. ఈ లెక్కన కార్మికుల దగ్గర వసూలు చేసేది ఆ లెక్కల ప్రకారం ఎంత అన్నది ఈ విధంగాఉంది. సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో 23 మంది పెనుబల్లి ఆస్పత్రిలో24మంది కల్లూరు ఆసుపత్రిలో 14 మంది చొప్పున మొత్తం 61 మంది శానిటేషన్ వర్కర్లు పనిచేస్తున్నారు. వీరందరికీ నెలకి ఒక్కొక్కరి దగ్గర ప్రావిడెంట్ ఫండ్ పేరుతో రూ 3,090లు ఈఎస్ఐ ఫినాయిల్ సబ్బులు సరుకులు పేరుతో రూ 2,010 రూపాయలు చొప్పున ఈ విధంగా నెలకు ఒక్కొక్కరి దగ్గర రూ 5,010 రూపాయలు చొప్పున కట్ చేస్తున్నారు. అంటే పై మూడు హాస్పిటల్లోని 61 మంది కార్మికుల దగ్గర నెలకి రూ 3,11,100 లుచొప్పున వసూలు చేస్తున్నాడు అన్నమాట ఈ లెక్కన ఏడాదికి రూ 36 లక్షల 22 వేల రెండు వందల రూపాయలు అంటే ఈరెండేళ్ల కాలానికి 72 లక్షల నలభై నాలుగు వేల 400 రూపాయలు ఈ పేరుతో కాంట్రాక్టర్ వసూలు చేసి కార్మికుల ఖాతాల్లో జమ చేస్తున్నానని చెబుతున్నాడే తప్ప అట్టి ఖాతా నెంబర్లు అడిగితే కాంట్రాక్టర్ నిరాకరిం చడంతో దీంతో మాకు అనుమానాలు వచ్చి డబ్బులు జమవుతున్నాయా లేదా అని కార్మికుల్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ బెదిరింపుల చూస్తుంటే మాకు అనుమానాలు కలుగుతున్నాయని మా పొట్టలు కొట్టి కాంట్రాక్టర్ పొట్ట నింపుకున్నాడని కార్మికులు లబోదిబోమంటున్నారు.